మదరాసు కార్పొరేషన్ జన్మదినోత్సవం —4-వ పేజీ

బర్మా కాందిశీకకూలీల రాయబారం —3-వ పేజీ

# ఆంధ్రపత్రిక.

సైగాన్‌కు భారత సైనికులు: కుంజ్రూ ప్రభృతుల విమర్శ —2-వ పేజీ

డిఫెన్సు చట్టం 26 రూలు రద్దు —1-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd No 1118 Vol 32. MONDAY. 1st October, 1945. No. 152. వెల ఒకఅణా { Founder : K. Nageswara Rao.

# జావాదేశభక్తులకు భారతజాతీయ కాంగ్రెస్ ఆదర్శం

## ఇండో-చైనా స్వాతంత్ర్య పోరాటం

### విదేశీయ సేనలపై గొరిల్లాల తిరుగుబాటు

లండన్, సెప్టెంబరు 29 : ఫ్రెంచి యిండోచైనా ముఖ్యపట్టణమైన సైగాను నగరాన్ని గతరాత్రి అక్కడకడ ఇంకా తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించుచునే యున్నవి. అచట బ్రిటిషుసోల్జరులు గూర్కా సిపాయీలు వీధులలో గస్తీ తిరుగుచున్నారు. జాతీయ స్వాతంత్ర్యమునకై ఆందోళనచేయుచున్న అనామువాసులు సైగాను లోనికి ప్రవేశించకుండా నివారించుచున్నారు. చాలామంది ఫ్రెంచి పౌరులు స్త్రీలు పురుషులు పిల్లలు ఈ అల్లరులకు తాళలేక పారిపోయి వచ్చి హోటళ్లలో వసారాలయందు దాచుకొనియున్నారు. తిరుగుబాటు వార్తలు వీధులలో దోచుకొనకుండా అచటి పత్రికా ప్రతినిధులుకూడా నెంటు చిన్న తుపాకులను తీసికొనిపోతున్నారు.

ఇచటికివచ్చిన బ్రిటిషుసేనలు ఇచట ప్రజాశాంతి భద్రతలను నెలకొల్పి యీ రాజ్యాన్ని తిరిగి ఫ్రెంచివారికి ఒప్పజెప్పుతారు. ఏభవనంలోనుండి యైనను తుపాకులు కాల్పబడవచ్చును. నగరంలో దీపాలులేవు. అందువల్ల రాత్రిఅంతా చీకటిమయంగా ఉంది. అనామువాసులైన గొరిల్లా సైనికులు తిరుగుబాటు తీవ్రంగా సాగిస్తున్నారు. ఫ్రెంచివారైనా, బ్రిటిష్‌వారైనా, జపానువారైనా, సరే భేదం పాటించకుండా వారిమీద తుపాకులను అనామియులు కాలుస్తున్నారు.

#### ఇండో చైనాలో చైనా సేనలెందుకు ?

ఫ్రెంచి ఇండోచైనాలో ఇప్పుడు 15 వేల చైనాసేనఉన్నది. అనామునుండి పడమరగాఉన్న లావోస్‌కు యీ సేన పోతున్నది ఫ్రెంచి ఇండోచైనాలో చైనా సేనలెందుకు ఉండాలి. అనే విషయమై ఫ్రాన్సులోని ఫ్రెంచి ప్రభుత్వమునకు బోధపడుటలేదు.

#### డగోలుగారి ఉత్తరువు

సింహళంలోని కాండీనగరమందు ఫ్రెంచివారి దూరప్రాచ్యరంగసేన జనరలు డెగోలుగారి ఆధిపత్యంలో ఉంది. వీరు తమసేనను తీసికొని నెంటనే ఫ్రెంచి ఇండోచైనా ముఖ్యపట్టణమైన సైగానుకు సింహళంనుంది పోవలసినదిగా ఫ్రాన్సునుంచి డెగోలుగారు ఉత్తరువు జారీచేశారు. అనటి బ్రిటిషు సేనలు ఫ్రాన్సుయొక్క మిత్రభావమును చూపిస్తూ వ్యవహరించుచున్నందుకు ఫ్రాన్సులోని ప్రభుత్వాధికారులు సంతోషిస్తున్నారు.

మంగళవారం నాడు పట్టపగలు సాయుధులైన గొరిల్లాలు సైగానునగరములో ఫ్రెంచివారి యిండ్లలో ప్రవేశించి 40 మంది పురుషులను స్త్రీలను ఎత్తుకొని పోయినారు. ఘూర్కా పటాలం నెంటనే వెళ్లి వారిలో 31 మందిని రక్షించిరి. 9 మంది ఫ్రెంచివారిని ఆ నుండి గీండ్లు కడుపులో పొడిచి నదిలో పారవేశారు.

## రాజప్రతినిధితో సంభాషణలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: నరేంద్రమండలి ప్రతినిధులు భోపాల్ నవాబు నాయకత్వాన రాజప్రతినిధి కడకు రాయబారం వెళ్లి రెండుగంటలసేపు సంభాషణలు జరిపారు. సంస్థానాధిపతులకు ఇండియా ప్రభుత్వ రాజకీయ శాఖకును మధ్య వివాదగ్రస్తమై యున్న కొన్ని విషయములను గురించి చర్చించారని తెలుస్తోంది. ఈ విషయాల గూర్చి చర్చలు గత సంవత్సరమే ప్రారంభమైనవి కాని స్థాయి సంఘము రాజీనామా ఇవ్వడంచేత చర్చల కప్పుడంతరాయం కలిగింది.

## స్వాతంత్ర్య సంపాదనకు అహింసావిధాన అనుసరణ

### ప్రజానాయకుడు సాకర్నో సంకల్పం

### జావాకు అదనపు బ్రిటిష్ సేనలు

బటేవియా, సెప్టెంబరు 29 : డచ్చి యీస్టు యిండీసు దీవులలోని ప్రజలు తమకు స్వపరిపాలనాధికారం కావలెనంటున్నారు. ఇవి హాలండుదేశమువారి ఏలుబడిక్రింద ఉన్న దీవులు. యీ దీవులలోని ప్రజలు డచ్చి ఏలుబడిక్రింద ఉండుటకు అంగీకరించుట లేదు. ఇటీవల యీ దీవులు జపానువారి ఆక్రమణలో నున్నప్పుడు, జపానువారికడ ఒక ప్రజాప్రతినిధి ప్రభుత్వమును ఏర్పాటుచేసి ఆ ప్రభుత్వవర్గమును తమ చేతిలోని కీలుబొమ్మలవలె ఉంచుకొన్నారు. అప్పుడు ప్రజాప్రభుత్వ వర్గమునకు సోకర్నోగారు ప్రధానమంత్రిగా వ్యవహరించారు. ఈ జాతీయ మంత్రివర్గమున కంతటికి గురుపీఠంగా డా॥ హట్టాగారు జాతీయ నాయకులై కథ నడిపిస్తూఉన్నారు. సోకర్నోగారు ప్రధానమంత్రిగా ఇప్పుడుకూడా వ్యవహరిస్తున్నారు. వీరి ప్రభుత్వవర్గంలో 17 మంది మంత్రులున్నారు. సోకర్నోగారు తాము ఇదివరలో నిర్బంధవిధిగా బలాత్కరింపబడుట వల్ల జపానువారి అధికారమును శిరసావహించితిననన్నారు.

సోకర్నోగారు తమ అభిప్రాయమును ప్రజలతరఫున మిత్రమండలి మిలిటరీ అధికారులకు నివేదిస్తానన్నారు.

డచ్చి యీస్టు యిండీసు దీవులలోనికి దిగుచున్న మిత్రసేనలకు ప్రజలందరును తోడ్పడి పనిచేయవలసినదిగా సోకార్నోగారు ప్రజలను ప్రబోధిస్తూ ఉత్తరువులు జారీచేశారు.

ఆస్ట్రేలియా మిత్రమండలి సర్వసేనానియగు మాంటుబాటనుగారి ఉత్తరువుల ననుసరించి బ్రిటిషుసేనలు, భారతీయ పటాలములుజావాదీవిలో దిగినవి. జావాలో కొన్ని జపానుసేనలు ఇంకా ఉన్నాయి. డచ్చి యీస్టు యిండీసులో ప్రజా సంక్షేమములు లేకుండా శాంతిభద్రతలను నిర్వహించే నిమిత్తమై యీ జపానుసేనలు ఇంకా ఉపయోగించుకొనబడునని అక్కడదిగిన బ్రిటిషుసేనల తాలూకు సేనాపతియైన సర్ ఫిలిప్ క్రిస్టిసన్‌గారు అన్నారు. ఈ డచ్చి యీస్టు యిండీసు దీవులలో ప్రశాంత పరిస్థితులను ఏర్పాటుచేసిన తర్వాత యీ దీవులను తిరిగి డచ్చివారికి (హాలెండు ప్రభుత్వానికి) ఒప్పజెప్పడమగును, అని ఫిలిప్ స్వ క్రిస్టిసను గారు అన్నారు. ఇచటికి డచ్చిసేనలు రాకూడదని ఇచటి ప్రజలు ప్రస్తుతం ప్రతిఘటిస్తున్నారు. కనుక ఇచటకు డచ్చి సేనలు రాకూడదని కూడా క్రిస్టిసన్ గారు నిషేధించినారు. ప్రజాశాంతి యీ దీవులలో ఏర్పడిన మిమ్మట యిచటి జపాను సైనికులను తొలగించి, యీ దీవులను డచ్చివారికి ఒప్పగిస్తామన్నారు. యీ దీవుల పరిపాలనా వ్యవహారములలో మాకు ఎట్టి ప్రసక్తియు నున్నా అక్కరలేదన్నారు. డచ్చిసేనలు ఇక్కడ దిగితే మేము సహించము అని ప్రజలు అన్నారు. గనుక యిచటకు నేను డచ్చిసేనలుదిగలేదు.

ఇచట ప్రజాశాంతిని నెలకొల్పుటకు మాత్రమే బ్రిటిషుసేనలు దిగినవని మాంటుబాటెనుగారు ప్రకటన సింగపూరు నుంచిచేశారు. డచ్చి యీస్టుఇండీసు దీవులలోని ప్రజలు యథేష్టముగా తమ నిత్యకృత్యన్యవహారములను జరుపుకోవచ్చునన్నారు. ఇప్పుడున్న న్యాయచట్టముల ప్రకారంగానే ప్రభుత్వం సాగుతూ ఉండవలెననియు ప్రజాశాంతి కోసం మాంటుబాటెనుగారు జారీచేసే ఉత్తరువులను మాత్రము ప్రజలు శిరసావహిస్తూ ఉండవలెననియు ప్రకటించారు.

#### సోకర్నోగారి అహింసాదీక్ష

మిత్రసేనలు యీ దీవులను ఆక్రమించుట సాగించిన రెండుగంటలకు సోకర్నోగారు తమ విదేశాంగమంత్రితో సంప్రతించారు. డచ్చివారు యీ దీవులను తమ స్వాధీనమునకై పీడించుచున్నారు. ఈ ప్రజాపీడనము తొలగిపోవుటకే మేము పోరాడుచున్నాము అని సోకర్నోగారు అన్నారు.

2 వ పేజీ చూడుడు

## సంపూర్ణస్వాతంత్ర్యమే ఎన్నికల్లో ముఖ్యలక్ష్యం

### బెంగాల్ మాజీప్రధాని ఫజులుల్‌హక్ విజ్ఞప్తి

క్విట్, సెప్టెంబరు 28 : సంపూర్ణ స్వాతంత్ర్యము, క్విట్ ఇండియా యిష్యూలమీద తాము రాబోవు ఎన్నికల పోటీ చేయనున్నట్లు మాజీ బెంగాల్ ప్రధాని ఏ. కే. ఫజులుల్‌హక్‌గారొక బహిరంగసభలో ప్రకటించారు. ఆసాం లెజిస్లేటివు అసెంబ్లీ స్పీకరు శ్రీ బసంత కుమార్‌గారు అధ్యక్షత వహించారు. పై యిష్యూలమీద ఇండియా అంతటా ఎన్నికలందు అఖండవిజయమును బడసి సంపూర్ణస్వాతంత్ర్యమునకు భారతదేశం అర్హమని ఋజువుచేయగలమని ఫూక్ గారు అన్నారు.

#### కరాచీలో జాతీయముస్లిముల సభ

కరాచీ, సెప్టెంబరు 29 : రాబోయే ఎన్నికలలో అభ్యర్థులను నియమించుటానికి సింధు అంతటనుండి జాతీయ ముస్లిములను ఆక్టోబరు 2 వ తేదీని కరాచిలో జరిగే సభకు భా॥ బి॥ మాలాబక్సుగారు ఆహ్వానించియున్నారు.

#### కాంగ్రెస్‌యెడల జనసామాన్యానికి అభిమానం

పెషావర్, సెప్టెంబరు 18 : బొంబాయిలో ఏ. ఐ. సి. సి. సభకు హాజరై పెషావరుకు తిరిగివచ్చిన సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఖాన్ ఆలిసుల్ ఖాన్‌గారు సంప్రతింపులో యిట్లు తెలిపారు. కాంగ్రెసు యెడలనూ సంపూర్ణ స్వాతంత్ర్య యెడలనూ ప్రజాసామాన్యానికి గల అభిమాన ఉత్సాహములు ఏ. ఐ. సి. సి. సభలో బాగా విదితమైనవి. భారతీయుల కోర్కెలను బల ప్రయోగంవల్ల అణచ వీల్లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం త్వరలో సిద్ధించగలదని నా విశ్వాసం.

## భాషాప్రయుక్త రాష్ట్రాలు అవశ్యకత

పూనా, సెప్టెంబరు 29 : కర్నాటకంలోగల అఖిలభారత కాంగ్రెస్ సభ్యులును, కర్నాటక ఐక్యసంఘాధ్యక్షుడు శ్రీ రంగారావు దివాకర్‌గారును, బొంబాయిలో ఏ ఐ సి సి సమావేశమునకు పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారిని దర్శించి భారత దేశరాష్ట్రాలను భాషాప్రయుక్త సిద్ధాంతం ప్రకారం తిరిగి విభజించడం అవసరమని తెలిపి కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో యీ విషయం చేర్చాలని కోరిరి. కాంగ్రెస్ మొదటి నుంచి యీ సూత్రాన్ని ఆమోదించి యుండుటవల్ల కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో దానిని చేర్చటానికి ఏలాటి ఆక్షేపణ యుండదని నెహ్రూగారు చెప్పారు.

డా॥ పట్టాభి సీతారామయ్యగారిని యీ విషయమై అడుగగా ఆయన కూడా ఆలోచికను బలపరుస్తానని చెప్పారు.

## ఇఫ్తికారుద్దీన్ రాజీనామా

లాహోర్, సెప్టెంబర్ 29: మియాన్ ఇఫ్తికారుద్దీన్ నేడు పంజాబురాష్ట్రకాంగ్రెసుసంఘ అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చాడు. మొన్నటి అ. భా. కాం. సంఘ సమావేశంలో ఇతడు కావించిన ఉపన్యాసం చదివినవారందరును ఇది రేపోమాపో జరుగుతుందని అపేక్షిస్తూనే వచ్చారు. చాలాకాలంనుంచి ఇతనికి కమ్యూనిస్టు సంపర్కముంది. కాంగ్రెసు కార్యప్రణాళిక గూర్చిన తీర్మానానికి ఇతడు ఏ. ఐ. సి. సి. లో ప్రతిపాదించిన సవరణ పూర్తిగా కమ్యునిస్టులచే ప్రేరితమైనది; ఆ సవరణలో భారతదేశ విభజనకు కాంగ్రెసును అంగీకరింప జేయజూచాడు.

తీసుపక్షపాతియైన ఇతడు రాజీనామా ఇచ్చినందుకు కాంగ్రెసు వర్గాలలో ఎవ్వరు విచారించటం లేదు. మౌలానా ఘజ్నవీ పంజాబుకాంగ్రెసు అధ్యక్షుడౌతాడని తెలుస్తోంది; వీరు స్థానిక మహమ్మదీయ దేవాలయంలో ఇమామ్; వీరు సర్వసమ్మతుడైన మౌల్వీకూడాను. మౌలానా అజాదుకు నిరంతరాతిథ్యమిచ్చే ఇఫ్తికారుద్దీన్ కాంగ్రెసునుంచి రాజీనామా ఇవ్వడం చేత రాష్ట్రపతి అక్టోబర్ మొదటివారంలో లాహోరువెళ్లటం పడకపోవచ్చును.

## జపాన్ లొంగుబాటు వ్యవహారాలు

### భారతదేశానికి ప్రాతినిధ్యం

లండన్ సెప్టెంబరు 29 : జపాన్ లొంగుబాటు వ్యవహారాల విభాగాన్ని నిర్ణయించే దూరప్రాచ్య కమీషనులో సభ్యత్వం వహింప భారతదేశమునుకూడా ఆహ్వానించాలని బ్రిటను కోరుచున్నది. బ్రిటనుయొక్క యీ కోరికను అమెరికా అంగీకరించి దానిని రష్యా చైనాల అనుమతికి పంపనున్నది. ఈ విషయం నిన్న రాత్రి అధికార ప్రకటనలో వెల్లడి ఆయ్యెను. (రాయిటరు)

మాస్కో, సెప్టెంబరు 29: మంచూరియానుంచి సోవియట్‌సేనల ఉపసంహారం ప్రారంభమైనదనీ, నవంబరులోగా ఆకార్యం పూర్తియగునని మాస్కో రేడియో యీరాత్రి వెల్లడించింది. రాయిటరు.

## ఎన్నికలు - సిక్కులు

### కాంగ్రెస్ వాగ్దానం

లాహోరు, సెప్టెంబరు 29 1929 సంవత్సరంలో లాహోరు కాంగ్రెసువారు సిక్కులకు కాంగ్రెసు ఒక వాగ్దానం పాటింపబడునని కాంగ్రెస వర్కింగుకమిటీ సభ్యుడు సర్దార్ వల్లభాయి పటేలుగారు శిరోమణి అకాలిదళ్ కార్యదర్శికి జవాబు లేఖ వ్రాశారని ఆలాహాబాద్ ప్రెసు తెలుపుచున్నది.

గుజరాన్వాలాలో ఇప్పుడు జరుగుచున్న సిక్కుల సమావేశానికి అఖిలభారత అకాలీ సమావేశానికి హాజరైనవారు సర్దార్ పటేలు లేఖయందలి ఆంశముల భావములు తెలిపి కాంగ్రెస్ అకాలీ ఐక్యతకు దారితీయగలదని అభిప్రాయాన్ని వెల్లడించారు.

### విదేశాంగ మంత్రుల సభ

లండను, సెప్టెంబరు 29 విదేశాంగ మంత్రుల సభ రేపు ఆదివారం మధ్యాహ్నం తిరిగి జరుగుచు యీ రాత్రి ప్రకటింపబడెను. ఈ సభ ఆదివారము నాడు జరగడం యిదియే మొదటి సంఘటనగును. ఈవారం జరిగిన రెండు సమావేశాలలో ప్రస్తుత సభ అసలు దస్తావేజుల నకళ్ల పరిశీలన జరిగెను.

(రాయిటర్)

### కాంగ్రెసులో చేరిన క్రొత్త ముసల్మాను

లక్నో, సెప్టెంబర్ 28 లక్నోలోని హాకీఖత్ అనే పత్రిక యొక్క సంపాదకుడను అనీస్ అహమ్మద్ అబ్బాసి గారు కాంగ్రెసులో చేరారు

## కాశీలో రాజకీయఖైదీల హింస

### పోలీసు ఉద్యోగి ప్రవర్తన : నెహ్రూ నిరసన

అలహాబాదు, సెప్టెంబర్ 29: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పత్రికలకీ ప్రకటన విడుదలచేశాడు:

కాశీలో ఇటీవల జరిగిన బీభత్స దుర్నయం గూర్చి నాకు బొంబాయిలో ఉండగా, వార్తలు వచ్చినై. బెనారెస్ జైలు నుంచి ముగ్గురు రాజకీయ ఖైదీలను కేసు విచారణకై మైలుదూరంలో ఉన్న ఒక కోర్టుకు తీసుకవెళ్లవలసి వచ్చినదట. కాళ్లకూ చేతులకూ సంకెళ్లు తగిలించి ఈ మైలుదూరం వారిని నడవమన్నారు. కాని వారు కాళ్లకు సంకెళ్లుండగా నడవటం వీలుకాదు కాబట్టి బండిలో తీసుకో వెళ్లమన్నారు. దీనికి పోలీసువారు కోపగించి వారిని తన్ని కిందపడేసి, చచ్చిన గొడ్డును శ్మశానానికి ఈడ్చుకొని పోయేట్లుగా వీరిని కాళ్లుచేతులుపట్టుకొని త్రోవపొడుగునా కోర్టుదాకా బరబరా ఈడ్చుకొని వెళ్లారు. వారి బట్టలు చర్మాలు చిరిగిపోయినై. వారు కోర్టుకు చేర్చబడేటప్పటికి ముడ్డి వీపు తొడుగుడి నెత్తురుకాలవలు కట్టింది. వీరు దోవలో తాగటానికి నీళ్లడిగారు; అడిగినందుకు పోలీసువాళ్లు అపహాస్యము, అవమానము చేశారు.

దుర్నయాలు చేసిచేసి చివర అభ్యాసం వల్ల మానుషత్వం కోల్పోయినవారుకూడా ఇట్టి ఘోర బీభత్సాన్ని సెరపలేరని పిస్తుంది కాని ఎదంతా కాశీలాంటి మహాపట్టణంలో బట్టబయలుగా జరిగిన విషయం దీనికి స్థానికన్యాయవాదిసంఘము తమజులుపున వ్యక్తపరచి ఈపోలీసు చర్యనధికేపించారు

ఈ దుర్నయాన్ని కళ్లారా చూచిన వాళ్లు ఎల్లా సహించి ఊరుకున్నారా అని నా కాశ్చర్యం వేస్తోంది పర్యవసానాలు ఏమైనాసరే, కొన్ని విషయాల్లో సహనం అసాధ్యమౌతుంది.

ట్వీస్డేల్ అనే ఒక పోలీసు ఇన్స్పెక్టరు ఈదుర్నయానికి ముఖ్యభాగస్థుని తెలుస్తోంది. ఘోరత్వంలోనూ, అమానుషత్వంలోనూ న్యాయశాస్త్రంలో ఉన్నే ఖించిన అన్ని దుర్నయాలను అతిక్రమించిన ఈ బీభత్సచర్యను సెరపినందుకుగాను వాణ్ణి బహిరంగకోర్టులో శిక్షించవలెను ఎవరి యాజమాన్యంకింద క్రూరత్వ అమానుషత్వము ఇట్టి ఘోర వికృతరూపంలో ప్రదర్శితమైనో అట్టియజమానివర్గంనుంచా, పోలీసు సూపరింటెండెంటు, డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్‌లతో సహా తీసివేయవలసియున్నది


# దీపావళి ప్రదర్శనము

దీపావళి పండుగకని ప్రత్యేకముగా కాశీ, బెంగుళూరు, బెంగాలు బొంబాయి నుండి క్రొత్త రకములు

## వేలకొలది చీరలు

యిప్పుడు అమ్మకమునకు సిద్ధముగా ఉంచితిమి.

ధరలు సగానికి సగము తగ్గినవి.

మా ప్రత్యేకత:

27 అం॥ వెడల్పు గల వాయిల్సు గ॥ రు. 1-8-0.

త్వరగా వచ్చి మేలు రకము తీసుకొనుడు.

## బెనారెస్ సారీ మ్యూజియం

191, మౌంటురోడ్డు, మద్రాసు.


## ఇండియా రక్షణ చట్టంలోని 26-వ నిబంధన త్వరలోనే రద్దు

### మిగతానిబంధనలు మరొక సంవత్సరం అమలు

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 : ఇండియా రక్షణచట్టంలో 26-వ నిబంధనను ప్రభుత్వం త్వరలో రద్దు చేయబోతున్నదని తెలుస్తున్నది. ఇది వైస్రాయి వేవెలు చూపుతున్న సౌహార్ద సూచనలలో మరొకటనే భావించవచ్చు. వివిధ కంట్రోలు ఉత్తర్వులతో సహా ఇండియా రక్షణ చట్టం పూర్తిగా 1946 - వ సంవత్సరం సెప్టెంబరు మాసాంతానికి తొలగిపోతుందనే నమ్మవచ్చు.

ఇండియాప్రభుత్వ న్యాయశాస్త్ర నిపుణులు రెండు ముఖ్యవిషయాలను గురించి ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమాప్తదినంగా ఏ తేదీని అధికారపూర్వకంగా నిర్ణయించదమన్నది ఒక అంశం. యుద్ధసమయంలో కేంద్రప్రభుత్వం స్వీకరించిన ఎమర్జెన్సీ అధికారాలలో వేటిని యుద్ధానంతర భారత దేశాభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికే పంచడం అన్నది రెండవవిషయం. ఇందుకు ఇండియాప్రభుత్వ చట్టసవరణ అవసరం.

## లార్డ్ పెథిక్ లారెన్స్ త్వరలో ఇండియాకు రానున్నాడు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 : ఇండియా కార్యదర్శి పెథిక్ లారెన్స్ కొద్ది రోజులలో భారత దేశమునకు రానున్నాడని ఇక్కడ వదంతులు ప్రబలంగా ఉన్నాయి. ఈ దేశములోని రాజకీయ పరిస్థితులను స్వయముగా తెలుసుకొనుటకే వీరు రానున్నారు. బ్రిటిష్ ప్రభుత్వ విధానములో లారెన్స్ భారత దేశయాత్ర యేట్టి మార్పునూ సూచింపకపోయినా, ఫలానా తేదీలోగా బ్రిటిషువారి ఇటీవల ప్రతిపాదనలను అమలు జరుప ప్రభుత్వం నిశ్చయించినట్లు నెల్లడిస్తారని తెలుస్తున్నది.

లారెన్స్ ఇక్కడ యెక్కువ రోజులు వుండడు. అందు చేత భారతరాజకీయ నాయకులనూ, సంస్థానాధీశ్వరుల ప్రతినిధులనూ ఢిల్లీకే ఆహ్వానించి అక్కడ వారితో రాజకీయసమస్యాపరిష్కార మార్గముల నన్వేషిస్తారని తెలుస్తున్నది.

## కావలెను

పశ్చిమగోదావరిజిల్లా యాజమాన్యములో గల బోర్డు ప్రాథమికోన్నతి బాలికా పాఠశాలలలోనూ, ప్రాథమికబాలికా పాఠశాలలలోను సెప్టెంబరి గ్రేడు వుపాధ్యాయినులు కొలవలసియున్నారు. పదవు వుపాధ్యాయులు రెండు ఒకటికి రు 30-2/3-45 ల స్కేలు యివ్వబడును. కరువు భత్యముకూడా యివ్వబడును. సెప్టెంబరి గ్రేడు అర్హతలు గల వుపాధ్యాయిని కావలైన వున్నచో, పశ్చిమగోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులకు 20-10-45 తేది లోగా దరఖాస్తులు పంపుకోవలెను.

(Sd) G. Venkatareddy,
President, District Board,
West Godavary, Ellore.

---

ఆంధ్ర యూనివర్సిటీ, గుంటూరు.

### కనీసము పూర్తిచేసిన ఎస్. ఎస్. ఎల్. సి. అర్హతగల కలిగివున్నవారి నుండి యూనివర్సిటీ కాలేజీలలో లేబరేటరీ అటెండర్ల పుస్యోగములకు ది 10-10-45 లోగా రిజిస్ట్రారుగారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. వేతనము గ్రేడు రు 20-20-1-30 మరియు రు 10/- ల హెచ్చుధరల అలవెన్సు యివ్వబడును. వయస్సు, అర్హతలు, అనుభవము, ఆప్షనల్ సబ్జెక్టు మొదలైన వివరములతో దరఖాస్తులు పంపుకొనుడు.

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.

---

## రు. 2000 బహుమతి

డిలక్సు హెయిర్‌ఆయిల్ నెం. 501 వెంట్రుకలను ప్రవృద్ధిసిద్ధమైన విటమిన్ ఆహారము. దీనిలో ఇట్టలం, పొట్టెవెంట్రుకలు, మెదడు బలహీనత, తలనొప్పి, నిద్రలేమి మున్నగువాటిని నరిపరచు గుణములకలదు. వెంట్రుకలను కుదుళ్ళ నుండి నల్లపరచును. బుడ్డి ఖరీదు రు 3/- 3 బుడ్లు (పూర్తిమోతాదు)కు పోస్టేజి వుచితం. తృప్తిచెందిన కాలాదారులనుండి అయాచితముగ పెక్కు యోగ్యతాపత్రములు వచ్చియున్నవి. యోగ్యతా పత్రములు నిజమైనవికాదని రుజువుపరచువారికి రు 2,000/-లు బహుమతి యివ్వబడును. ఆలస్యముకాకుండ నేడే ఆర్డరుచేయుడు. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. C (2-29)

IMPERIAL CHAMBER OF SCIENCE,
P. A. P. B. 61, LAHORE.

---

## వైద్యుల రిజిస్ట్రేషను

గవర్నమెంటువారి ఆయుర్వేద హోమియోయూనాని "రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్సు"గా కాగోరువారు వివరములకు అ. 2 బిళ్లలతో డా॥ యం. దొడ్డ యాచార్యులు, ఏలూరు, P. O. ప.గో. జిల్లావారికి వ్రాయుడు.

---




వృథా ఖర్చు చేయుకుము

## భవిష్యత్తునకై ఇప్పుడే నిలువచేయుము

నేటి పెట్టుబడి మార్గములలో ప్రశస్తమైనవి: ఇన్‌స్యూరెన్సు, కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్స్ బ్యాంకు ఎక్కౌంట్లు, పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంకు ఎక్కౌంట్లు.—అన్నిటికన్నా మంచివి—నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు, మరియు ప్రభుత్వపు బుణాలు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది.

---

## కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సరళ రోగములకు
గ్యారంటీ చికిత్స.
10 లక్షలో స్థానములగలదు. యోగ్యతాపత్రములు
ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు)
గోపాలపురము, తణుకు.

---

## సైయిగానుకు భారత సైనికులు

### ప్రొ॥ రంగా, కుంజ్రూల నిరసనము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: సైయిగానుకు భారత సైనికులను పంపినందుకు అసమ్మతి తెలుపుచు ప్రొ॥ రంగా ఎక్. ఎల్. ఏ., గారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: ఫ్రెంచి సామ్రాజ్య తత్వ పునఃస్థాపనమునకు వ్యతిరేకంగా ఆసియాప్రజలు సాగించుచున్న జాతీయ పోరాటమును అణచివేయుటకు బ్రిటిషు ప్రభుత్వమువారు భారత సైనికుల నుపయోగించుటను నేను నిరసించుచున్నాను. ఆసియా ఖండమునందలి స్వాతంత్ర్యోద్యమములను ప్రోత్సాహపరుచుటకు బదులు బ్రిటిషు లేబర్ మంత్రివర్గము ప్రపంచసామ్రాజ్యతత్వం చేతులలో కీలుబొమ్మయైనది. భారతసైన్యంపై తనకుగల అధికారమును అవకాశంగా గొని యితర ఆసియా దేశప్రజల నణచివేయుచున్నది. ఎంత శోచనీయమగు విషయము!"

అసమానమైన పోరాటమైనప్పటికి, జావా సుమత్రా ఇండోనీసియనులు, ఇండోచైనా అనామైట్లు ధైర్యసాహసములతో పీడాకరమగు సామ్రాజ్యతత్వమును ప్రతిఘటించి పోరాడుచున్నందుకు రంగాగారు వారిని ప్రశంసించుచున్నారు. ఆస్ట్రేలియా యందలి ఇండోనీసియన్ సున్నను ప్రజలవలె భారతప్రజలును, ప్రపంచమునందలి స్వాతంత్ర్యకాములను యితర ప్రజలందరును వారియెడల హృదయపూర్వకమగు సానుభూతి కలిగియున్నారనుట నిశ్చయమని చెప్పుచున్నారు. రేపో మాపో ఈ సామ్రాజ్యతత్వపీడ ఫాసిజమువలె తొలగక మానదనియు, మిత్రమండలివారు నాజీజమును, ఫాసిజమును రూపుమాపినట్లే ఆసియాప్రజలును, ఆఫ్రికాప్రజలును సామ్రాజ్యతత్వమును నిర్మూలము గావించెదరని రంగాగారు చెప్పుచు ధీరులను ఆనామైట్లు యెడలను, ఇండోనీసియనుల యెడలను భారతప్రజలు హృదయపూర్వకమగు సానుభూతి ప్రదర్శింపవలెనని కోరుచున్నారు. (అ. ప్రె.)

---

## భారత సైనికుల నెందుకుపయోగించిరి?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: పండిత హృదయనాథ కుంజ్రూగారు ఈక్రింది ప్రకటనగావించుచున్నారు:, జాతీయవాదులు స్వాతంత్ర్యము కోరుటవల్ల ప్రారంభమైన అల్లరుల నడచుటకు ఇండోచైనాలో భారత సైనికుల నుపయోగించుచున్నారని పత్రికలద్వారా తెలియుచున్నది. అల్లరులుజరిగిన ప్రదేశములకు 600 భారతసైనికులను విమానములలో తీసికొనివెళ్లిరని నేటి వార్త తెలుపుచున్నది. ఇండోచైనా స్వాతంత్ర్యోద్యమము నడంచుటకు భారతసైనికుల నెందుకు ఉపయోగించిరని, ఈ సందర్భమున వారేమిచేసినది భారతదేశ ప్రజలకు వివరించి చెప్పుట భారతప్రభుత్వ కర్తవ్యమైయున్నది. తన మిత్రుల యెడల బ్రిటను తన బాధ్యతను నిర్వర్తించుటకుగాను డచ్చి ఫ్రెంచి వారితో కలిసి జావా, ఇండోచైనా ప్రజలపై కత్తిగట్టి యుద్ధము చేయవలసిన ఆవశ్యకత లేదని సింగపూరులో బ్రిటిషు యుద్ధ మంత్రి లార్డ్ గారు చెప్పినట్లు ప్రకటింపబడినది. ఐన, తమకు స్వాతంత్ర్యమొసంగవలసినదని కోరుచున్న ఈ దేశప్రజలపైకి భారత సైనికులను ప్రయోగించుట కేమి కారణముండగలదు? ఇందుకై మన సైనికుల నుపయోగించుటకు మనము అనుమతి తెలుపుటలేదు. ఏ దేశమునందలి స్వాతంత్ర్యోద్యమమైనను అణచివేయుటకు ముందు మన సైనికుల నుపయోగించరాదని కోరవలెను. (అ. ప్రె.)

---

## జపానువారే రెచ్చగొడుతున్నారట

లండన్, సెప్టెంబరు 28: లాంసబాలు పరగులపై సంతకాలు చేసినప్పటికి, ఇండోచైనాలో మిత్రరాజ్యాలను ప్రతిఘటించుడానికి అక్కడివారిని జపానువారే ప్రోత్సహిస్తున్నారనీ, ఈప్రతిఘటనకు తగిన కుట్టు పన్నుట చేస్తున్నారనీ "డెయిలీ హెరాల్డ్" ప్రత్యేకవిలేఖరి స్ట్రేమన్ ఒక్లీ సైగాన్‌నుంచి వ్రాస్తున్నాడు. ఇతడు ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నాడు. చాలా విచిత్రమైన పరిస్థితులలో ఇంగుకు నివర్మనాలు బయటపడినవి. అన్నామిటెస్ వారిని జపానువారే రెచ్చగొడుతున్నారు." సైగాన్‌కు వాయవ్యంగావున్న పయానాశ్రమానికిపోయి నిర్ధారించిన ఒక జపాన్ కార్యాలయం కనిపించిన. ఈ కార్యాలయ మధ్యాహ్నమున శీఘ్రసంఘర్షణ జరగింది. అన్నామిటెస్ సేనలు పద్దనుల్యాబలంతోనే ప్రతిఘటన కొనసాగించినవి.

---

## సోషలిస్టు ఇండియా ప్రథమ అధ్యక్షుడు

### నెహ్రూకావలెనని ఫెన్నర్ బ్రాక్వేవేగాథ వాంఛ

#### నెహ్రూ పదకమునకు సోషలిస్టు నాయకుల ఆమోదము

(ఒక ప్రత్యేక విలేఖరి)

లండన్, సెప్టెంబరు 29: "నేను చనిపోవులోపల పండితజవహర్లాల్ నెహ్రూయునైటెడ్ సోషలిస్టు స్టేట్సు ఆఫ్ ఇండియా ప్రథమ అధ్యక్షుడగుట చూడవలెనని గాఢముగా వాంఛించుచున్నాను." అని సోషలిస్టు ఇండియాకు పండిత నెహ్రూ రచయారుచేసిన పథకమును ఆమోదించుచు ఐ. ఎల్. పి. రాజకీయ కార్యదర్శి ఫెన్నర్ బ్రాక్వేగారు ప్రకటించిరి. నెహ్రూపథకమునెడల బ్రిటిషు సోషలిస్టు వర్గములవారికి అత్యంత సదభిప్రాయ మేర్పడినది. "భారతదేశము, స్వతంత్రమగునప్పుడు 1917-సం॥పు సోవియటు విప్లవమంత ముఖ్యమైన విప్లవమును కొనసాగించునని ఆశించుచున్నాను. కాని, సోవియటు విప్లవములో కలిగిన కష్టములు, రక్తపాతము లేకుండ అన్యమార్గముల ద్వారా భారతదేశము ఈ విప్లవమును కొనసాగించునని ఆశించుచున్నాను" అని బ్రాక్‌వేగారు చెప్పిరి.

#### కోక్ గారి వ్యాఖ్య

"భారత స్వాతంత్ర్యము విషయమై బ్రిటిషు ప్రభుత్వవైఖరి స్పష్టముచేయ పండిత జవహర్లాల్ నెహ్రూగారు లేబర్ మంత్రివర్గమునకు ఆవకాశమొసంగియున్నాడు. నూతన సూచనల నావరించిన అస్పష్టతను, గూఢత్వమును కాంగ్రెసు నాయకులతో సమాలోచనలు జరిపి విచ్ఛిన్నము గావించు అవకాశము ఆయన మనకొసంగియున్నాడు. ముందు కర్తవ్య నిర్వహణమునకు పూనుకొనవలసిన వారు బ్రిటిషువారే." అని లేబర్ పార్టీ పార్లమెంటు సభ్యుడు కోక్ గారు వ్యాఖ్యానించిరి.

పండిత నెహ్రూగారి సోషలిస్టు పథకము విషయమై కోక్‌గారిట్లు చెప్పిరి:

భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగిన రెండవ భారతదేశమునందలి సామాన్య జనమును భూస్వాములు, పెట్టుబడిదార్లు, పారిశ్రామికుల పిడికిలిలో నుంచిన వారమగుదుమని చాల మంది తరుచుగా నాతో చెప్పుచున్నారు. పండిత నెహ్రూగారి ప్రకటన ఈ సమ్మకమును పటాపంచలు గావించుచున్నది. భారతదేశమునకు స్వాతంత్ర్య మొసగిన రెండవ బ్రిటనులో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వము యేసోషలిస్టు విధానమునకు కట్టుబడియున్నదో అట్టి విధానమునే భారత ప్రజలు పండిత నెహ్రూ మున్నగు నాయకుల నాయకత్వమున సాధించుటకు అనుకూల పరిస్థితులను కల్పించినవారమగుదుము. ఇప్పుడు భారతసమస్య కేవలము రాజకీయ స్వాతంత్ర్యమునకు సంబంధించినది మాత్రమేగాదు. ఆర్థిక, సాంఘిక సంబంధములను గొప్పమార్పులు భారతదేశములో జరుగవలసియున్నవి. ఇంతియగాదు భారతదేశమును సోషలిస్టుదేశముగా చేయవలసి యున్నది."

#### నెహ్రూ పథకము అత్యుత్తమమైనది

'పండిత నెహ్రూగారి పథకము అత్యంత ప్రశస్తమైనది. క్రమసన్నద్ధతలో భారతదేశమును సోషలిస్టు వ్యవస్థక్రిందికి తీసికొనిరావలసిన యెడల ముందు స్వాతంత్ర్యము అత్యావశ్యకమని పండిత నెహ్రూగారు చెప్పినమాటలలో నేను సంపూర్ణముగా ఏకీభవించుచున్నాను" అని భారత ఆర్థికపితృయు, ప్రజాహిత జీవియునగు డా॥ ఎస్. గంగూలీగారు చెప్పిరి. బ్రిటనందలి భారతీయులందరు ఈ విధముగానే పలుచుచున్నారు.

---

## సోషలిస్టులకు ఉత్సాహము కలిగించునది

(రాయిటర్ ఏజన్సీ)

లండను, సెప్టెంబరు 29: ఇటీవల పండిత నెహ్రూగారు గావించిన ప్రకటన భారత స్వాతంత్ర్యములో సంపూర్ణ విశ్వాసము కల సోషలిస్టులకు ఉత్సాహము కలుగచేయునదని లేబర్ పార్లమెంటు సభ్యుడును, భారత స్వాతంత్ర్యమునకై పనిచేయువాడును అగు కోక్ గారు చెప్పిరి. కాంగ్రెసు పెట్టుబడిదార్ల సంస్థయని, స్వార్థమునకై సామాన్య ప్రజలను పీడించు సంస్థయని గావింపబడుచున్న ఆరోపణలు పండితుని ప్రకటనవల్ల నాశమగునని ఆయన చెప్పుచున్నారు. 'కాంగ్రెసు చరిత్ర యందు యిది నూతన ఘట్టమును ప్రారంభించుచున్నది. భారతదేశమునందు ఆర్థిక, సాంఘిక అభివృద్ధి అత్యావశ్యకమని పండిత నెహ్రూగారు గ్రహించుచున్నట్లు అది స్పష్టము చేయుచున్నది. ఈ విభాగమునకు తోడ్పడ బ్రిటనునందలి ప్రతి సోషలిస్టుకు అవకాశములకలవు. పండిత నెహ్రూగారి ప్రకటనకు పురస్కరించుకొని బ్రిటిష్ లేబర్ ప్రభుత్వము భారతదేశమునకు సామ్రాజ్యతత్వ పునఃస్థాపనకు పూనుకొనవలసిన బాధ్యతగలదని నేను నమ్ముచున్నాను.'

అని సోషలిస్టు ఇండియాకు పండిత నెహ్రూ రచయారుచేసిన పథకమును ఆమోదించుచు ఐ. ఎల్. పి. రాజకీయ కార్యదర్శి ఫెన్నర్ బ్రాక్వేగారు ప్రకటించిరి. నెహ్రూపథకమునెడల బ్రిటిషు సోషలిస్టు వర్గములవారికి అత్యంత సదభిప్రాయ మేర్పడినది. "భారతదేశము, స్వతంత్రమగునప్పుడు 1917-సం॥పు సోవియటు విప్లవమంత ముఖ్యమైన విప్లవమును కొనసాగించునని ఆశించుచున్నాను. కాని, సోవియటు విప్లవములో కలిగిన కష్టములు, రక్తపాతము లేకుండ అన్యమార్గముల ద్వారా భారతదేశము ఈ విప్లవమును కొనసాగించునని ఆశించుచున్నాను" అని బ్రాక్‌వేగారు చెప్పిరి.

#### కోక్ గారి వ్యాఖ్య

"భారత స్వాతంత్ర్యము విషయమై బ్రిటిషు ప్రభుత్వవైఖరి స్పష్టముచేయ పండిత జవహర్లాల్ నెహ్రూగారు లేబర్ మంత్రివర్గమునకు ఆవకాశమొసంగియున్నాడు. నూతన సూచనల నావరించిన అస్పష్టతను, గూఢత్వమును కాంగ్రెసు నాయకులతో సమాలోచనలు జరిపి విచ్ఛిన్నము గావించు అవకాశము ఆయన మనకొసంగియున్నాడు. ముందు కర్తవ్య నిర్వహణమునకు పూనుకొనవలసిన వారు బ్రిటిషువారే." అని లేబర్ పార్టీ పార్లమెంటు సభ్యుడు కోక్ గారు వ్యాఖ్యానించిరి.

పండిత నెహ్రూగారి సోషలిస్టు పథకము విషయమై కోక్‌గారిట్లు చెప్పిరి:

భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగిన రెండవ భారతదేశమునందలి సామాన్య జనమును భూస్వాములు, పెట్టుబడిదార్లు, పారిశ్రామికుల పిడికిలిలో నుంచిన వారమగుదుమని చాల మంది తరుచుగా నాతో చెప్పుచున్నారు. పండిత నెహ్రూగారి ప్రకటన ఈ సమ్మకమును పటాపంచలు గావించుచున్నది. భారతదేశమునకు స్వాతంత్ర్య మొసగిన రెండవ బ్రిటనులో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వము యేసోషలిస్టు విధానమునకు కట్టుబడియున్నదో అట్టి విధానమునే భారత ప్రజలు పండిత నెహ్రూ మున్నగు నాయకుల నాయకత్వమున సాధించుటకు అనుకూల పరిస్థితులను కల్పించినవారమగుదుము. ఇప్పుడు భారతసమస్య కేవలము రాజకీయ స్వాతంత్ర్యమునకు సంబంధించినది మాత్రమేగాదు. ఆర్థిక, సాంఘిక సంబంధములను గొప్పమార్పులు భారతదేశములో జరుగవలసియున్నవి. ఇంతియగాదు భారతదేశమును సోషలిస్టుదేశముగా చేయవలసి యున్నది."

#### నెహ్రూ పథకము అత్యుత్తమమైనది

'పండిత నెహ్రూగారి పథకము అత్యంత ప్రశస్తమైనది. క్రమసన్నద్ధతలో భారతదేశమును సోషలిస్టు వ్యవస్థక్రిందికి తీసికొనిరావలసిన యెడల ముందు స్వాతంత్ర్యము అత్యావశ్యకమని పండిత నెహ్రూగారు చెప్పినమాటలలో నేను సంపూర్ణముగా ఏకీభవించుచున్నాను" అని భారత ఆర్థికపితృయు, ప్రజాహిత జీవియునగు డా॥ ఎస్. గంగూలీగారు చెప్పిరి. బ్రిటనందలి భారతీయులందరు ఈ విధముగానే పలుచుచున్నారు.

---

## సెకార్నో సంకల్పం

(1-వ పేజీ తరువాయి)

డచ్చి యిస్టుఇండీసు దీవులలోని ప్రజాస్వాతంత్ర్యోద్యమము (సుకర్ణ ఆస్ట్రేలియా దీవులలోని కార్మిక జనమున్నూ భారతదేశంలోని కాంగ్రెసుకమిటీయున్నూ అభిమానమును చూపినందుకు వారికి మేము కృతజ్ఞులము. ఇప్పుడు భక్కడ దినచున్న మిత్రసేనలతో మాకు సంఘర్షణ కలుగనేరదు.

మా స్వాతంత్ర్యోద్యమం పూర్తిగా అహింసాత్మకమైనది. ఇండియాలో కాంగ్రెసు మహాసభవారు అవలంబించిన అహింసా తత్వమునా తలకు బాగా ఎక్కినది. అందువల్ల యిస్టు ఇండీసు దీవులోని ప్రజాశ్రేష్టములను కూడా అహింసా ధర్మపద్ధతినే అనుసరించి సాధించుటకు నిశ్చయించానుఅని సోకర్నో గారుఅన్నారు.

గత మూడుసంవత్సరాలలోను ఇక్కడి ప్రజలనే జపానువారొక సైన్యంగా తయారుచేశారు. ఈ స్వదేశీయ సైన్యమంతయున్నూ ఇప్పుడు నిరాయుధము చేయబడినది. రద్దుచేయబడిన యీ దేశీయ సైన్యములోని వారుకూడా స్వాతంత్ర్యోద్యమములో చేరియున్నారు.

మేజరు క్రిస్టిసనుగారు రేపు బటేవియాకు వస్తారు. డచ్చి ప్రభుత్వ ప్రతినిధులకున్నూ డచ్చి యిస్టుఇండీసు దీవులలోని ప్రజానాయకులకున్నూ ఒక సమావేశమును కొందుచేబిలు సభగా ఏర్పాటుచేస్తానని క్రిస్టిసనుగారు అన్నారు. ఇట్టి సమాలోచనసభకు ఇదివరలో డచ్చి వారు సమ్మతించియుండలేదు.

జవాలో జపానువారి వశమందుండిన యుద్ధఖయిదీలు కొందరున్నారు. వారిని అచటనుండి విడిపించి తీసికొనిరావలసి యున్నది. అందుకొరకున్నూ అచటి జపానుసైనికులను నిరాయుధులను చేయుటకున్నూ మాత్రమే అచట ఇప్పుడు బ్రిటిషు సేనలు దిగినవని క్రిస్టిసనుగారు అన్నారు.

ప్రస్తుతం యిక్కడ ప్రభుత్వ పరిపాలన యావత్తు సోకర్నో గారి ఆధిపత్యము క్రిందనే జరుగుచూయుంటుంది. కాని సోకర్నోగారి పక్షమువారైన వాలంటీరు సైనిక దళములు మాత్రము నిరాయుధమొనర్పబడునని క్రిస్టిసనుగారు అన్నారు.

---

## ప్రవేశోత్సవం వాయిదా

అనంతపురం, సెప్టెంబరు 29:

అనంతపుర జిల్లా కాంగ్రెసు భవన ప్రవేశోత్సవము అక్టోబరు 4-వ తేదిన డాక్టరు పట్టాభిగారు జరుపునట్లు లోగడ నిశ్చయించినది. వారానాటికి వచ్చే వీలు లేదని తెలిపి ప్రస్తుతం నిలిపివేయడమైనది. దీనితోపాటు జిల్లా కాంగ్రెసు వర్కర్ల సమావేశమున్నూ వాయిదాపడినది.

## కి॥ శే॥ గోపరాజు బ్రహ్మానందంగారు

బెజవాడ, సెప్టెంబరు 30:

శ్రీ గోపరాజు బ్రహ్మానందంగారు నేటి ఉదయం 7-30 గంటలకు స్వగృహములో 55-వ యేట కాలధర్మం చెందారు. వీరికి 90 ఏళ్ళ వయసుగల తల్లి, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇక్కడి రామమోహనగ్రంథాలయం స్థాపకులలో వీరొకరు. 1932 ఉప్పు సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 6 నెలలు శిక్షనుభవించారు. బెజవాడ పత్రికా విలేఖరుల సంఘానికి వీరు అగ్రగణ్యులు. పూర్వం ఆంధ్ర పత్రికకు బెజవాడ విలేఖరిగా ఉండేవారు. కొద్దిరోజులక్రితం వరకు హిందూ విలేఖరిగా ఉండేవారు.

---

ప్రభుత్వము భారతదేశముయెడల సానుభూతి తెలుపు ప్రకటన గావింపవలెను. భారత దేశసమస్య యిప్పుడు ప్రపంచ సమస్యయైనది. సామ్రాజ్య తత్వవాదులకు సహజమగు అంధత్వమును విడనాడి లేబర్ ప్రభుత్వము ఈ హాపోహలతో సమస్యను నడుపక పెదరని ఆశించుచున్నాను. మనము భీష్మించి, ఎక్కువ బిగువగా నున్నయెడల సామ్రాజ్యమును బంధించుచున్న తాడులు మనచేతులలో తెగిపడగలవు. పండిత నెహ్రూ తెలుపుతెరిచియుంచినాడు. ఇట్టివానికి లేబర్ ప్రభుత్వము నిష్కపటముగాను, విశ్వాసముతోను జవాబుచెప్ప వీలగును. నెహ్రూగారి విజ్ఞప్తిని సోషలిస్టు సంఘము నిరాకరింపజాలదు. మనది అంతర్జాతీయోద్యమము. మానవులందరు సోదరులని, అన్నిజాతులు సమానమని మనము తెలుచుచున్నాము. మార్గములను సూచించుట నా పని కాదు. కాని జెండుదేశముల మధ్య సూత్రవృత్తిగా మేర్పడుటకు పండిత నెహ్రూ ప్రకటన అవకాశ మొసంగునని, ఇందువల్ల త్వరలో భారత స్వాతంత్ర్యము సిద్ధించునని ఆశించుచున్నాను" అని కోక్ గారు చెప్పుచున్నారు.

---

## బ్రిటిష్‌వారి క్రొత్తసూచనలు: కాంగ్రెస్ విమర్శ

### బ్రిటనులో అభిప్రాయముల పోకడలు

లండన్, సెప్టెంబరు 28: క్రొత్త సూచనలపై భారతీయులు గావించిన విమర్శలవిషయమున బ్రిటిషుప్రజల అభిప్రాయములో రెండుపోకడలు కనిపించుచున్నవి. వాస్తవికస్థితిగతులను పరిగణించువారు కాంగ్రెసువిమర్శ సమంజసమైనదే యని అంగీకరించుచున్నారు. ఇట్టివారి అభిప్రాయమును నెలిబుచ్చుచు లేబర్ పార్లమెంటుసభ్యుడు కోక్ గారు డెయిలీ హెరాల్డుకు ఒక లేఖ వ్రాసెను. 'భారత స్వాతంత్ర్యము విషయమై భారతీయులవలంబించు దృఢత్వమును మన మెన్నడు గ్రహించెదము? మసల్ బరోలో లార్డ్‌పెథిక్ లారెన్సు గావించిన ఉపన్యాసము బ్రిటను పాలకవర్గమువారు చెప్పమెహర్బానీమాటగా భావింపబడునని నిశ్చయముగా చెప్పగలను. భారతదేశమునుండి వెళ్లిపోవుట తప్పతక్కినదంతయు చేయమనము సిద్ధముగానున్నాము. అని కోల్ గారు లేఖలో వ్రాసిరి.

కోల్ గారు నిష్కపటముగా చెప్పిన మాటలకు ఆగ్రహము తెంది స్వాతంత్ర్యమిచ్చుటయే మన ఉద్దేశ్యము' అనుశీర్షికను డెయిలీ హెరాల్డు సంపాదకీయము వ్రాసినది. కాంగ్రెసుకును ముస్లిమ్‌లీగుకును మధ్య విభేదములు కలవను మాటలలో వ్యాసము ప్రారంభమగుచున్నది. బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ చిత్తశుద్ధిని భారతీయులంగీకరింపవలెనను మాటలతో వ్యాసము సమాప్తమగుచున్నది.

బ్రిటిషువారి కార్యక్రమము యెడల భారతీయులు ప్రదర్శించిన ప్రతికూలభావము పైస్థుకు కోపము కలిగించినది. నేటి ఉదయము పత్రిక సంపాదకీయ వ్యాసము వ్రాయుచు జిన్నాను ప్రోత్సహించుమాచన గావించుచున్నది. రెండు పెద్ద రాజకీయ పక్షములలో నొకటగు ముస్లిమ్ లీగు క్రొత్త బ్రిటిషుపథక స్వరూప స్వభావములవిషయమై మౌనంగాను, వ్యవహారసరళిలో నుండుటకు కారణం తక్కువగా నున్నదని చెప్పుచున్నది. కాంగ్రెస్ వైఖరికి పత్రిక కటకట పడుచున్నది. "ముస్లిములను, ఇతర మైనారిటీలను పరిగణింపకుండ వెంటనే కాంగ్రెసుకు అధికారము సంక్రమింపజేయు ప్రకటన ఒక్కటే కాంగ్రెసువారికి సంతృప్తి కలిగించియుండెడిది. అంతర్యుద్ధమునకు సులభంగా త్రోవవేయు ఈ పద్ధతిని అవలంబించు ఉద్దేశ్యము బ్రిటనుకు లేకపోవుటచేత బ్రిటిషువారి పథకమును సాధ్యమైనంత తీవ్రంగా ఖండించుటతప్ప కాంగ్రెసుకు మరియొకమార్గము లేకపోయెను' అనిపత్రిక వ్రాయుచున్నది.

---

## అమెరికా బ్రిటన్ సంప్రదింపులు

### క్రాలే రాజీనామా

వాషింగ్టన్, సెప్టెంబర్ 29: రాయిటర్ విలేఖరి విలియమ్‌హార్టుకాదల్ ఇలావ్రాస్తున్నాడు: లీన అమెరికన్ విదేశాంగ ఆర్థిక నాయకత్వపదవికి రాజీనామా యిచ్చి, అమెరికాకు బ్రిటన్‌కు జరుగుచున్న సంప్రదింపులలోంచి వి. టి. క్రాలే వైదొలగినాడు. ఇతడు తొలగిపోవటంవల్ల అమెరికా బ్రిటన్ పట్ల ఉదారమైన ఆర్థికనీతిని అవలంబించడానికి అవకాశం కలిగింది. జపానుయుద్ధం ముగిసినవెంటనే అరువు కాలుపద్ధతిని అమెరికాచేత రద్దు చేయించడానికి క్రాలేయే చాలవరకు బాధ్యుడు. ఇతడు జరుగుచున్న ఆర్థికరాయబారాలలో బ్రిటన్ పట్ల ఏమాత్రము సానుభూతి చూపడంలేదు.

ఇక, త్వరలోనే రెండుపక్షాలకు సంతృప్తికరమైన ఒడంబడిక జరగవచ్చును.

---

## బ్రిటన్‌కు ఆర్థికసాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 28:

బ్రిటన్ స్టెర్లింగు నిలువల విషయము త్వరలోనే నిర్ణయానికి రానున్నది.

బ్రిటన్ ఎమరికాలకు జరుగుతున్న సంప్రదింపులలో బ్రిటన్ పక్షాన ఆర్థికశాఖ సలహాదారైన లార్డ్‌కీన్సు, హామీల్టన్ రాయబారియైన లార్డ్ హాలిఫాక్సు ప్రాతినిధ్యం వహిస్తున్నారు; ఎమరికా తరపున ఉపకార్యదర్శియైన విలియమ్ క్లేటన్, ఆర్థికశాఖా కార్యదర్శియైన హ్వైటర్ వీన్సు ప్రతినిధులు.

1. బ్రిటనకు ఆర్థిక సహాయము, 2. ఎమరికా బ్రిటనుల పరస్పర వాణిజ్య ఆటంకములు. ఈ రెండు సమస్యలను వీరు పరిష్కరించవలసి యున్నది.

బ్రిటన్ స్టెర్లింగు నిలువలను వీలైనంత తగ్గింపు చేసే పరకుమీద ఎమరికావారు బ్రిటన్‌కు రూ 1300 కోట్లు రూ 1630 కోట్లుకు మధ్య అప్పివ్వడానికి అంగీకరించవచ్చునని తేలుతోంది. కాని ఇంకా నుతి నిర్ణయ మేదీ జరుగలేదు. బ్రిటన్ అమెరికా ప్రతినిధులు ఈ విషయమై ఏ ఒడంబడిక చేసుకొన్నప్పటికీ దానిని కాంగ్రెసు కూడా ఆమోదించవలసి యున్నది.

---

## 'బొంబాయి అల్లరులు మతకలహాలుకావు'

### పటేల్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 29: బొంబాయి కాంగ్రెసు కార్యదర్శియైన శ్రీ ఎస్. కె. పటేల్ బొంబాయి కొట్లాటలగూర్చి నేడు కావించిన ప్రకటనలో పౌరులందరు శాంతియుతంగా ప్రవర్తించమని విజ్ఞప్తి చేశాడు.

ప్రకటనలోని కొన్ని అంశములివి: "మన నగరముయొక్క శాంతియుత వాతావరణ మీ విధంగా అల్లరులతో సంక్షోభించి పోవడము చాలా విచారకరమైన విషయము. ఈ దుర్నయాలను పురికొల్పిన హేతువేదో తేల్చిచెప్పడం కష్టము. దొంగచాటుగా సంఘవిరోధులయే ప్రజను కత్తి వేటుతో చంపడం గాయపరచటం సులభమైన ఈ నీచకృత్యాలకు 'మతకలహాలు' అని పేరు పెట్టటం సబబుకాదు. ఇలా ప్రచారం చెయ్యటంవల్ల ఇరుమతాలవారికీ పరస్పర వైషమ్యం రగుల్కొల్పడమే తప్ప తదితర మేమీ సిద్ధించదు. ఈ అల్లరులలో కష్టాలపాలైన అందరికి కాంగ్రెసు శాయశక్తులా సాయంచేస్తుందని చెప్పడం అనవసరం. 1942 లో కాంగ్రెసు స్థాపించిన పి. వి. బి. వాలంటీర్ దళము ఇదివరకే పని ప్రారంభించింది. వారు కొట్లాటలు జరిగే ప్రదేశాలలో వాలంటీర్లను పెట్టి త్రోవపోయేవారిని ఆ వైపుకు రావద్దని హెచ్చరించడము, స్టేషన్లలో డాక్సులలో నూ వాలంటీర్లనుంచి ప్రయాణికులను సురక్షితమైన ప్రదేశాలకు కొంపోటము మొదలైన స్వచ్ఛందసేవచేస్తున్నారు. అవసరమైనవారికి తాత్కాలింగా నివాసభోజన వసతులు కూడా ఏర్పరుస్తున్నారు."

### పరిస్థితి బాగుపడింది

బొంబాయి, సెప్టెంబరు 29: బొంబాయిలో నిన్నరాత్రి 10 గంటలకు కర్ఫ్యూ ఉత్తరువు అమలు జరిపినప్పటినుంచీ, పరిస్థితులు చాలా బాగుపడినవి; రాత్రి 9 గంటలనుంచి ఇంతవరకు మళ్లీ అల్లరు లేమీ జరుగలేదు.

దొమ్మీజరిగిన ప్రదేశాలలో ఇప్పుడు పూర్తిగా శాంతి స్థాపితమైంది. యథాప్రకారంగా ట్రాములు బస్సులు నడుస్తున్నయి. అధికారులుచేసిన ప్రకటన ప్రకారము ఇంతవరకు కొట్లాటలలో మరణించినది 25 గురు గాయపడ్డది 112 గురు. అల్లరులు ప్రారంభమైనప్పటినుంచీ ఇవ్వాళ మధ్యాహ్నం వరకు పోలీసువారు 85 మందిని ఎరెస్టుచేశారు.

---

## హిందూ మహాసభ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

లాహోర్, సెప్టెంబరు 29: రానున్న ఎన్నికలకై హిందూమహాసభ సన్నద్ధమౌతోంది. ఇంగ్లీషులోను వివిధ మాతృభాషలలోను, ఆయారాష్ట్రాలలో అరడజను వార్తా పత్రికల నారంభిస్తారని తెలుస్తోంది.

---

జపాను ప్రధాని హిగాషికుని

---

## పంజాబు జాతీయ ముస్లిములు

లాహోర్, సెప్టెంబరు 29: పంజాబు జాతీయ ముస్లింలు ఎన్నికలకై సన్నాహాలు చేస్తున్నారు. యూనియనిస్టుపార్టీ, లీగుమెజారిటీ ప్రతీప వర్గాలతో 

5-10-45 తేదీ గొప్ప ప్రారంభము

జయంతి దేశాయి ప్రొడక్షన్ - గొప్ప సాంఘిక చిత్రము.

# జా ఒ (హిందీ)

ఈశ్వరలాల్, ముబారక్, దీక్షిత్, కౌసల్య నటించిన చిత్రము

# వెల్లింగ్టన్ (మద్రాసు).

గుడ్విల్ రిలీజు.


## దరఖాస్తులు

దిగువ తెలిపినకోట్ల అగ్ని, నౌక, ప్రమాదముల వగైరాల భీమావ్యాపారమునకు క్రింది కంపెనీల తరఫున ప్రిన్సిపల్ మరియు లైసెన్సు యేజంట్లుగా పనిచేయుటకు పలుకుబడిగల వ్యక్తులనుండి ఫరములనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| | |
|---|---|
| నెల్లూరు | బెజవాడ |
| తెనాలి | మచిలీపట్నం |
| గుంటూరు | కాకినాడ |
| గుడివాడ | రాజమండ్రి |
| యేలూరు | విశాఖపట్టణం |

సెప్టెంబరు 30 వ తేదీ తరువాత మా బ్రాంచి సెక్రటరీ శ్రీ ఎస్. జగదీశన్ పైస్థలములలో పర్యటన మొనర్చెదరు కావున అభ్యర్థులు వారిని కలిసికొనవచ్చును.

1. స్టెర్లింగ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, న్యూఢిల్లీ.
2. స్టాండర్డు జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, కలకత్తా.
3. టీపర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.
4. విశ్వభారతి యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.

కంబైండ్ బ్రాంచి : 10, లింగిచెట్టి వీధి, మదరాసు.

కే. ఎస్. రామమూర్తి, ఎం. ఏ., రెసిడెంట్, మేనేజరు.

EAGLE CHAPPALS
CAWNPORE

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు

జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి(రిజిస్టర్డు)

ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి

అంటువ్యాధులను రానీయవు

M. MUDDANNA & SONS D MM B CITY

దేవాలయములు, మసీదులు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పడకగదులలోను, విందులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తులా) రు. 12/- పోస్టేజి వేరు.

ట్రేడ్ మార్కు

ఎం. ముద్దన్న అండ్ సన్సు,

సర్ ఫ్యూ మర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.

బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

W. P. S. M. M. 1

# చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టును ఒక గొప్ప అద్భుతమైన శాస్త్రమిది. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివాడుస్వచ్ఛముగాదిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరముచలనగాని, నరములలలహీనతచలనగాని గొంతునసచలనగాని, మూర్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధముచే చేసినచేల చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, రైనాబజారురోడ్డు, మద్రాసు.


## ఎన్నికల సంరంభం

### కమ్యూనిస్టుపార్టీ తైయ్యార్

గుంటూరు, సెప్టెంబరు 28: "కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుతో పోటీచేయ నిశ్చయించింది. అక్టోబరు 15 కు సంతర్తివినరాలు ప్రకటిస్తాము" అని కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఆర్. నరసింహారెడ్డిగారు నేడు ఆంధ్రపత్రిక విలేకరితో చెప్పారు.

## ఆంధ్ర సిండికేట్ సమావేశం

### మద్రాసు ప్రభుత్వం గ్రాంటు

గుంటూరు, సెప్టెంబరు 28 : ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ సమావేశము 21, 22 తేదీలలో ఇక్కడ వైస్ ఛాన్సలరు కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతనజరిగినపుడు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లకు, రీడర్లకు, ఉపన్యాసకులకు జీతాలు హెచ్చించి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. మద్రాసు ప్రభుత్వమువారు లక్ష రూపాయలు గ్రాంటు ఇస్తారని కూడా తెలుస్తున్నది.

కా. రా. రెడ్డిగారు ఇప్పటినుంచీ వాస్తవరులో వైస్ ఛాన్సెలరు కార్యాలయం పెట్టుకొని విద్యాలయ భవనాలను స్వాధీనం చేసుకుంటారట. డిసెంబరు మాసాంతమున విశ్వవిద్యాలయం ఆఫీసుకూడా వాల్తేరుకు కదిలిపోతుంది. 1946 జులై నుంచి కళాశాలలు సహితంగా విశ్వవిద్యాలయం పని యారంభిస్తూ అక్కడినుంచే సాగుతుంది. విద్యాలయ పురోభివృద్ధికి అనేక అవకాశములు వాల్తేరులో కుదిరినవనియు వచ్చేసాలున ఇంజనీరింగు కళాశాల నక్కడ స్థాపించవచ్చునని యెసేటు సభ్యుల అభిప్రాయము,

వచ్చే డిసెంబరులో బరిగే కాన్వకేషను ఇక్కడ గుంటూరులో జరగటానికి నాలుగోది ఆఖరుది.

### కమలాపురం

కడపజిల్లా కమలాపురం తాలూకా ముఖ్యస్థానమగు కమలాపురంలో నూలు మిల్లు స్థాపించుటకై ముఖ్యవ్యాపారస్థులును పురజనులును ప్రభుత్వమువారి అనుమతి కోరుచు అర్జీ పెట్టినారు. ఈప్రాంతమందు ప్రత్తి ఎక్కువగా పండును. రాయలసీమలో పరిశ్రమల నభివృద్ధిచేయు ఉద్దేశము సర్కారువారికి కలదు కనుక ఉత్తేజ్యు లభించగలదని నమ్మకంగా ఉన్నది.

## కమీషనర్‌ను తీసెయ్యండి

బరంపురం, సెప్టెంబరు 25 : మ్యునిసిపల్ కౌన్సిలు ప్రత్యేక సమావేశము నిన్న పి. నారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది. కౌన్సిలు తీర్మానాలను సరిగా అమలుపరచక, వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న కమీషనరు నృసింహానంద పండాగారిని తీసివేయాలని గాంధీ నారాయణమూర్తిగారు కోరు తీర్మానాన్ని ఉపపాదించారు. ఎం. వి. రమణరావుగారు దీన్ని బలపరచారు. ఒరియా కౌన్సిలర్లకు తెలిసేందుకు పై విషయాన్ని ఇమ్మడిపెట్టి రామమూర్తిగారు ఒరియాలోవివరించారు. ఇదంతా తెలుగువారి పన్నాగం అని యీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ఒరియా సభ్యులు కోరారు. ఆ పని జరగనందున బయటికి వారు వెళ్లిపోయారు. తీర్మానానికి 18 మంది అనుకూలంగా ఉన్నందున తీర్మానం నెగ్గింది.

## ప్రెసు కార్మికుల కోర్కెలు

గుంటూరులో యల్. జోగారావుగారి అధ్యక్షతన ప్రెసు వర్కర్సు యూనియనువారు సెప్టెంబరు 26 న సభ చేశారు. యం. వెంకటేశ్వరరావు, వాకిలాల గోపాలకృష్ణయ్యగార్లు ప్రెసు కార్మికుల కోర్కెలు, యజమానుల నిరంకుశత్వములను గూర్చి మాట్లాడారు.

గుంటూరు ప్రెస్‌వర్కర్సుకు ఎక్కువ కరువుభత్యం ఇవ్వవలసిన వర్కర్లు ప్రారంభించిన సమ్మెను బలపరుస్తు తెనాలిలో పట్టణ కేంద్రకార్మిక కాంగ్రెసువారు ఈ 26 న కాకుమాను వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను సభచేశారు. ప్రతి కార్మికునకూ విధిగా విద్యవచ్చేట్లు చేసే బాధ్యత మన సంఘంవారు వహించవలసినదిగా తీర్మానించారు.

## బీదలకు వైద్యశాలప్రారంభం

లేలంగి, సెప్టెంబరు 11: దండు నారాయణరాజుగారి స్మారకచిహ్నం నిన్న జరిగింది. సోకరాజు శ్రీరామరాజుగారు జండాను ప్రతిష్ఠించారు. సభకు పోతాప్రగడ శ్రీరామారావుగారు అధ్యక్షత వహించారు. ఉచితహోమియోపతీ వైద్యశాలను ఎం. సర్రాజుగారు తెరిచారు. తెలవర్తి కృష్ణమూర్తిగారు నారాయణరాజుగారి జీవిత చిత్రాన్ని ఆవిష్కరించారు. నడింపల్లి తిరుపతిరాజుగారు ఉపన్యసించారు.

### ఆంధ్రవిద్యావైద్య పరిషత్

ప్రతివారి భయంకరం కృష్ణమాచార్యులుగారు బెజవాడనుంచి ఇలా తెలుపగోరుచున్నారు—

పై పరిషత్ సమావేశం ఒంగోలులో అక్టోబరు 7, 8, 9 లలో వి. వి. రామానుజస్వామిగారి అధ్యక్షతను జరుగుతుంది. వైద్యులు రా ప్రార్థితులు.

## ఓటర్లుగా చేరండి

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఓటరుపేరా? మీ పేరు ఓటర్ల జాబితాలో ఉన్నదా? లేక వెంటనే వెంటనే చేర్పించుకో. అక్టోబరు 15 వరకే గడువు ఉన్నది. 21 సంవత్సరాల వయస్సు ఉండి సంతకం చేయగలిగితేచాలు. ఓటరుగా చేరవచ్చును. వెంటనే చేరండి.

## జిల్లా ఆహార కౌన్సిలు సమావేశం

బందరు, సెప్టెంబరు 24: కృష్ణాజిల్లా ఆహార కౌన్సిలు సమావేశం ఈ 22 న కలెక్టరు అధ్యక్షతను జరిగింది. రేషన్ అమలుపరిచిన అన్ని పట్టణాల్లోనూ రేషన్ తృప్తికరంగా జరుగుతున్నది. మెట్ట తాలూకాలలో బియ్యం రేక్కువ దొట్లకు ఎక్కువ బియ్యం ఉన్న తాలూకాలలోని మిల్లులనుండి కోటాపద్ధతిని బియ్యం సప్లయి చేయబడుతున్నది. యిప్పటికి మెట్టతాలూకాలకు 2000 బస్తాలు పంపబడినది. పంటలేరుకు సప్లయి చాలుంది. కౌవలసినంత స్టాకు నిలవచేయబడింది. బెజవాడలో కట్టెల రేషన్ పద్ధతి రద్దుచేయబడింది అని కలెక్టరు చెప్పారు. శెనగలు దొరకడంలేదని ఒకరు అనగా ఎగుమతి చేసే రాష్ట్రాలలో శెనగలు రవాణాకు దొరకడంలేదు. యితర రాష్ట్రాలనుంచి శెనగలు రవాణాచేయుటకు ప్రయారిటీని యిప్పించాలని వైల్వేవారిని కోరాలని కలెక్టరు చెప్పారు. మిరపకాయల ధరను తగ్గించటానికిగాను రవాణాను ఆపుచేయాలని కోరారనీ చెప్పారు. కొన్ని తాలూకాలలో వరిపైరుకు తెగులు తగిలిందని ఒకరు తెల్పగా వ్యవసాయ శాఖవారికి వ్రాసి నివారణోపాయాలను అన్వేషింపబడునని తెగులు తగిలిన వరిపైరును తాము స్వయంగా పరీక్షిస్తామనీ అన్నారు.

### నౌకానిర్మాణ సలహాసంఘ సభ్యులరాక

నిడదవోలు, సెప్టెంబరు 25: నౌకా నిర్మాణ సలహాసంఘ సభ్యులైన సర్ బి. రామారావు, ఎం. ఏ. మాస్టర్, శ్రీయుతులు ఏ. కోండారెడ్డి, యస్. సి. డైవర్, ఫోర్డు, కె. సి. కూపర్‌గార్లు ఈ 22 న ఇక్కడికి వచ్చారు. సింధియాషిప్‌బిల్డింగ్ యార్డుపోయి అక్కడి పరిస్థితులనూ, నౌకా నిర్మాణానికిగల అవకాశాన్నీ పరిశీలించారు. పై సభ్యులకు త్రికందాసు ఎం. గోకులదాస్‌గారు ఈ 23 న విందు చేశారు.

## హిందీ సప్తాహం

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు బెజవాడనుంచి యిట్లు ప్రకటిస్తున్నారు:—

అక్టోబరు 2 వ తేదీ గాంధీజీ జన్మదినము. అక్టోబరు 1 వ తేదీనుండి 7 వ తేదీ వరకు గాంధీజీసప్తాహసందర్భమున హిందీ ప్రచార సప్తాహమును ఊరూర జరుపగోరుతాము.

ఈ రోజేడు డిసెంబరులో దక్షిణభారత హిందీప్రచారసభ రజత జయంతి జరుగనున్నది. దానికి మహాత్ముడు అధ్యక్షులవహించనున్నారు. కాన, రజత జయంతి ఉత్సవమును దిగ్విజయముగా జరుపుటకు ఈ హిందీసప్తాహము ప్రాతిపదికగా నుండగలదు. ఆంధ్రప్రాంతమందలి హిందీభాషాభిమానులందరూ ఈ సప్తాహమును మాతనోత్సాహముతో జరుపగోరుచున్నాము.

అక్టోబరు 1 వ తేదీనుండి నవంబరు 15 వరకు "నయీ హిందుస్తానీ" తరగతులు అన్ని కేంద్రములలోను నడుపబడును. ఆ పరీక్షయందు ఉత్తీర్ణులైన విద్యార్థులకు మహాత్ముని సంతకముతోగూడ ప్రత్యేక ప్రమాణపత్రములు యీయబడును.

వివరములకు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘము, బెజవాడ అని వ్రాసిన తెలియగలవు.

## మృతి

డాక్టరు చావలి వంకటసుబ్బయ్యగారు తాడేపల్లిగూడెంలో 80 వ ఏట మరణించారు. వీరు చాలా సంవత్సరాలు వైద్యశాఖలో పనిచేసి, ప్రజలమన్నన లను పొందినవారు.

శ్రీశ్రీ సత్యవాడ వీరరాఘవయ్యగారు

గుంటూరు జిల్లా మూర్తిగారు బందరులోని ఇలా తెలుపుచున్నారు: బందరు పూర్తి పౌరులూ మల్లేశ్వరం గ్రామస్థులు, కాంగ్రెసు సేవకులు, యువకులు, సత్యవాడ వీరరాఘవయ్యగారు ఈ 15 వ ఆకస్మికంగా మరణించారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుకూ. వారి ఆత్మశాంతికి ప్రార్థిస్తున్నాము.

## బర్మాభారత కాందిశీక శ్రమికులు

### ఆచార్యరంగాగారిదౌత్యము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : ఆచార్య ఎన్. జి. రంగాగారి నాయకత్వాన బర్మా భారత కాందిశీక శ్రమికుల ప్రతినిధులు కామన్వెల్తు రిలేషన్సు డిపార్టుమెంటు కార్యదర్శినకు రాయవారం వెళ్లారు. బర్మాభారత కాందిశీకులకు వారు తిరిగి బర్మా వెళ్ళేంతవరకు కరువుభత్యాలు ఇవ్వటం మానివేయవలదని ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. కామన్వెల్తు రిలేషన్సు కమిటీవారి ముందు ప్రతినిధులు లాకయాదాస్తు భాగులుచేశారు. కూలివారిని పోగుచేసి పంపటానికై ఆమలులో ఉన్న నుత్త పద్ధతిని రద్దుచేయవలసినదని, కాందిశీక శ్రమికుల కంచరకు బర్మాలో ఉపాధులు కల్పించి తగినన వాసపదతు లేర్పరచవలసినదనీ, రెండేళ్ల కొకసారి బర్మానుంచి ఇండియాకు రానుపోను ఫ్రీ టికెట్టు ఇవ్వవలసినదని యీ దాస్తులో విజ్ఞప్తి చేశారు.

ఈ రాయబారం జరిగినతరువాత ఆచార్య ఎన్. జి. రంగాగారు ఈ క్రింది ప్రకటన కావించారు. కోటు అర్హతివిషయంలో బర్మా భారత కాందిశీకశ్రమికుల పట్ల ఏమీ అన్యాయం జరుగకూడదు. వర్తక భూస్వామి వర్గాలు కాందిశీక శ్రమికులను స్వప్రయోజనార్థం వినియోగించుకోకూడదు. కాందిశీక శ్రమికులు కోటు అర్హతనియమితమైన కాలము బర్మాలో నివసించారో లేదో ఋజువుచేయటం కష్టం కనక భారతప్రభుత్వము కాందిశీక బర్మా భారత శ్రమికులందరినీ బర్మా డామిసైలులుగానే భావించినారికి కోటు హక్కు ఇవ్వవలయును."

## జమైతుల్ కురైషీ లీగుతో చేరదు

లక్నో, సెప్టెంబరు 28: మస్లింలీగు వారు ఎన్నికల సందర్భంలో జమైతుల్ కురైషీ సంఘమును లక్ష్యంచేయనియెడల యీ సంఘమువారు మస్లింలీగును తప్పకుండా ప్రతిఘటిస్తారని సదరు సంఘఅధ్యక్షులు ఖాన్ బహదూరు భయ్యా హాజీరషీ ఉద్దీనుగారు ప్రకటించారు.

## అసామును పాకిస్తానులో చేర్చు ప్రయత్నము

కలకత్తా, సెప్టెంబరు 27: 'అసామును పాకిస్తానులో కలుపుటకు ప్రయత్నము చేసినను అసామ్ ప్రజలు పిరికివారు అన్నిమార్గముల ద్వారా ప్రతిఘటించెదరు' అని అసాము మాజీ ప్రధాని గోపీనాథ్ బార్డులాయ్‌గారు ప్రకటించుచున్నారు. పాకిస్థాను ప్రాంతములను సిద్ధపరించుచు నవాబ్ జబాలి యాకలీఖాను ఆలి ఖుర్ లో గావించిన ఉపన్యాసమునకు సమాధానమిచ్చుచు బార్డులాయ్‌గారిట్లు చెప్పుచున్నారు. 'అసాము సంతతిని పాకిస్థానులో కలుపు కోర్కె విపరీతమైనది. ఇట్టి కోర్కెను పాకిస్థాను వాలాలుగూడ యిదివరలో కోరియుండలేదు. ఇప్పుడు నూతనముగా కోరుచున్నారు. 1943 సం॥ వరకు పాకిస్థాను వాఙ్మయములో అసాము విషయమై యొక్కవగా ప్రస్తావనలేకుండెను. నవాబ్ బాదా తన ఉపన్యాసములో గావించిన నిర్వచనమును బట్టి విచారించిన ప్రస్తుత అసాము సరిహద్దులు పాకిస్థాన్‌లో చేరియుండజాలవు. అద్భుత మహమ్మదీయులు 100 కి 33 వంతులు మాత్రమే. నవాబ్ బాదాగారు యెట్టి స్వప్నములైనను గాంచుటకు నాకెట్టి ఆక్షేపణలేదు. కాని ఈ ఆశయములను కార్యరూపమున బెట్టప్రయత్నించినప్పుడు అసాము ప్రజలు సాగ్యమైన అన్నిమార్గములద్వారా ప్రతిఘటించెదరు.

## బొంబై సభల సందేశం

### శ్రీబాపినీడుగారి ప్రకటన

చెన్నపురి, సెప్టెంబరు 28: శ్రీమాగంటి బాపినీడుగారు యిట్లు వ్రాస్తున్నారు:—

బొంబాయిలో అ. భా. కాం. సంఘసభ కాంగ్రెసు మహాసభగా జరిగించిగాని కమిటీసభగాలేదు. వేలకొలది జనులు ప్రేక్షకులుగా వచ్చుట నాయకుల సందేశములను వినుటకు దుర్లు తేహతేహపడుచుండిరో విస్పష్టమగుచున్నది. అబాన్, పటేల్, నెహ్రూలగారల గర్జనలు సంపూర్ణ స్వాతంత్ర్యము త్వరలో రావలెనన్న కృష్ణ సంకల్పాన్నిగూడా బయలుపుచేస్తున్నవి.

కమ్యూనిస్టు నాయకుడు రణదివే ఆంధ్రగారు మాట్లాడినపుడు సభ్యులు మౌనము చూపలేకపోవుట కమ్యూనిస్టులంటే దేశంలోని అన్నిరాష్ట్రాలలో ఎట్టి అభిప్రాయమున్నదో స్పష్టపరచుచున్నది. బొంబాయిలో దంగాలన్న ఓడిపోవుటను బట్టి కాంగ్రెసు నాయకులందు ప్రజలకున్న సంపూర్ణ విశ్వాసము తెలియుచున్నది. సభా సమాప్తికిముందు పటేల్ నెహ్రూలు నిచ్చిన అంత్యఆదేశం చదివితే నూతన పౌర న్యాయసంఘటనయటలోనే సందేహములేదు. సందేశమునిచ్చారు. కర్తవ్యమును వెల్లడించారు. ఇక కార్య క్రమమును రూపనిగించుట మన కర్తవ్యమై యున్నది.


# అప్రతిమానమైన శక్తిగల అత్యద్భుత వ్యక్తి

వీరిలో సంప్రదించుడు. వీరి ప్రమేయమ్యాగంచిన హిందూదేశపు ఉద్దండ జ్యోతిష్కులు. తాంత్రికులు, రాజజ్యోతిషి, జ్యోతిషశిరోమణి పండిత రామేశచంద్ర భట్టాచార్య, జ్యోతిషార్ణవ, ఎం. ఆర్. ఎ. ఎస్. (లండను) అంతర్జాతీయవిద్యాధులు, కలకత్తాలో "బనర్జీ నివాస్" 105, గ్రే స్ట్రీట్, ఆర్ యిండియా ఆస్ట్రాలాజికల్ సొసైటీ అధ్యక్షులు. నమ్మరములు లేనివారి యొక్కయు. ఆధునికశాస్త్రజ్ఞు లనబడెడివారియొక్కయు బలుపుబడిలో వున్న ఆధునికప్రపంచమును వీరు హస్తసాముద్రికములోను జ్యోతిశ్శాస్త్రములోను కడుపు గల అతిమానుషశక్తికి దిగ్భ్రమ నొందచేసిరి. ఎవరి జాతకముయొక్క భూతభవిష్యద్వర్తమానముల గురించియైన వీరు చెప్పుచరిత్రములు హిందూదేశములో అపూర్వమైనవి. అప్రతిమానమైనవి. యుద్ధము ప్రకటింపబడిన మొదటిరోజున 4 గం॥లలో అనగా 1939.వ సం॥ సెప్టెంబరు 3-వ తేదినాదే ప్రస్తుత ప్రపంచసంగ్రామమున మిత్రమండలివారి విజయమును గురించి జ్యోతిషము చెప్పినది వీరొక్కరే. ఈ విషయము యిండియా మంత్రికిని, వైస్రాయికిని, బెంగాలు గవర్నరుగారికిని తెలుపగా అందినట్లు వారిపత్రములు వచ్చియున్నవి. వీరు భారతదేశములోని 18 మంది సంస్థానాధీశ్వరులకు జ్యోతిషసలహా దారు.

ఈ మండితోద్దండుని దివ్య జ్యోతిషశిలితనములు, దుష్టగ్రహజాలమును రూపుమాపు వీరి అద్భుత మంత్రవిధానము, కోర్టువ్యవహారాలు చిక్కులలో జయము కలుగజేయు వీరి శక్తి, యోగతాంత్రికశస్త్రంచే అసాధ్య మగు వ్యాధులను నయముచేయుటలో వీరి ప్రభావము నిజముగా అసాధారణమని సుప్రసిద్ధము. భారతసంస్థానాధీశులు, హైకోర్టు జడ్జీలు, డివిజన్ల కమిషనర్లు, అడ్వకేటు జనరలులు, నవాబులు, రాజాలు, మహారాజులు మొదలగువారును గాక ఇంగ్లాండు, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, చైనా, జపాను, మలయా, సింగపూరు మొదలగు దేశములందు సుప్రసిద్ధు లనేకులు వీరి అద్భుత శక్తులను గురించి ప్రశంసాపత్రములు నిచ్చియున్నారు.

వీరి అత్యద్భుత శక్తులను పరీక్షించిన హిందూదేశము విదేశములలోని సుప్రసిద్ధులు కొందరి చేత్లు దిగువ చూపబడినవి :

ఆటగర్ మహారాజా, రేవాగర్ ఆరవ మహారాజా సాహెబా త్రిపుర స్టేట్, కూచ్‌బీహార్ మహారాజా సాహెబా, ఆనరబుల్ మహారాజా సర్ మన్మథనాథ్ రాయ్ చౌధరి, Kt. ఆఫ్ కాంటేడ్, ఆనరబుల్ రాజా పి. డి. లాయ్‌రోడు, బెంగాల్ గవర్నమెంటు మంత్రి, ఆనరబుల్ చీఫ్ జస్టిసు, సర్ మన్మథనాథ ముఖర్జీ Kt. ఆఫ్ కలకత్తా హైకోర్టు, ఆనరబుల్ జస్టిస్ సర్ సి. మాధవనాయర్, Kt. ప్రీవీకౌన్సిల్, ఆనరబుల్ జస్టిసు శ్రీ పి. సి. రాయ్, పాట్నా హైకోర్టు, ఆనరబుల్ జస్టిసు శ్రీ ఎస్. ఎం. దాసు, కొండెహార్ స్టేట్ హైకోర్టు, ఒరిస్సా. శ్రీ జె. ఎ. లారెన్సు, బిసాకా, జపాను. శ్రీ ఆండ్రె దెంపె, యిరిగాయస్, అమెరికా. శ్రీమతి ఎఫ్. డబ్ల్యు. గిర్లెస్పి, డెట్రాయ్, మిక్ అమెరికా, శ్రీ సే. రూబ్‌పాల్ షాంగై, చైనా. శ్రీమతి సరళాదేవి ఎం. ఎల్. సి. ఒరిస్సా. శ్రీమతి లతికాదేవి, డిప్యూటి లీడరు, నేషనల్ వాల్‌ప్రదు, ఒరిస్సా. కెప్టెన్ ఆర్. సి. ధాబోల్, సి.ఐ. ఆఫ్ మినిస్ట్రేటివు కమాండెంటు శ్రీ బి. జి. దర్మాండో, ప్రొప్రైటరు. ఎస్ సి. అండ్ నోదరి వర్క్స్. సిలోను. ఆనరబుల్ శ్రీ సి.ఎన్. రాయ్ చౌధరి, టైస్‌కన్సల్ స్పెయిను. ఖానుబహదూరు సే. ఎస్. హుసాన్. సి. ఐ. ఇ. డిప్యూటి జనరలు మేనేజరు. ఇ.ఐ. రైల్వే. శ్రీ యిసాక్ ముమిమెటియ గవర్నమెంటు యింటరు ప్రైటరు, దెల్కాంగ్, పెన్టు ఆఫ్రికా. శ్రీ బి. ఎన్. రాయ్ చౌదరి, ఎం. ఎ. (కాంటబ్) బార్-ఎట్-లా, డిప్యూటి చేయరు, కలకత్తాకార్పొరేషను, కెప్టెను పి. సి. సేన్, ఎం, బి. ఐ. ఎం, ఎస్, మెడికల్ రిక్రూటింగు ఆఫీసరు, రాయ్‌పూరు. సి.పి, కుమార్ సి. సింహరాయ్ లాయ్‌సింగ్, పాట్నా స్టేట్. మహారాజా కుమార్, హిందోర్ వగైరా వీరందరు యీ జ్యోతిశ్శాస్త్రజ్ఞుని శక్తి ప్రభావములను స్వయముగా తెలిసికొన్నవారు.

ఆశ అన్నియు వదులుకున్నవా రందరు ఈ సంకటపు ఆశ్చర్య శక్తులను పరీక్ష చేయవలసినదిగా కోరబడుచున్నారు. కోరినవారికి వివరములు పంపబడును.

5 అద్భుతమైన తాయిత్తులు (గ్యారంటీ.) గుణంలేనిచో—నబ్బు నాపను.

## ధనద కవచం.

లేక లోక్షుకైద్ధా తాయిత్తు

దీనిని ధరించినవారు కొద్దిశ్రమతో అధికధనాన్ని ఆర్జించగలరు. ఎప్పుడైనా, దేన్ని గురించైనా తలచుకున్నంతమాత్రాన, అది నిరాలస్యంగా చేకూరుకుంది. లక్ష్మీదేవి వారి యిండ్లలోనే చిరస్థాయిగావుండి, క్షుత్రవంతానం, అపారసంపద, దీర్ఘాయువు, పేరుప్రతిష్ఠలు చేకూర్చును, దరిద్రదుర్దశాదిక (తంత్రములో వ్రాసియున్న ప్రకారము) రాజువలె దనవంతుని జేయును. వెల రు 7-10. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రధానంగలది రు 29-11-0. అన్నివిధములైన అదృష్టమును, సంపదను ప్రతికుటుంబీకుడును, లేదా వ్యాపారస్తుడును ఒక తాయిత్తును ఉంచుకొనవలెను.

## బగలముఖి కవచం

ఇది మీశత్రువులను జయించుటకు దోహ్వరును. ఈ కవచప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో, అభివృద్ధి, అధికారుల ప్రాదరము పొందగలరు. అంతేగాక దీనిని ధరించినవారు ఎట్టి వ్యాజ్యములలోనైనను గెల్వొందుదురు. ఇది అన్నిప్రమాదములను, అపాయములను రక్షిణ. వెల రు 9-2-0. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కలిగించేది రు 34-2-0 (దాదాపు తేనును గెలిచిన బాదాల్‌పదూర్ యీకవచాన్ని ధరించిరి.)

## వశీకరణ (మోహినీ) కవచం

దీనిని ధరించిన పురుషునికిగాని, స్త్రీకిగాని అందరు చెప్పుచేతులలో నుందురు. వెల రు 11-8-0. ప్రత్యేకపుది. సత్వర ప్రయోజనకారి రు 34-2-0.

## నృసింహ కవచం

ఈ కవచమును ధరించినయెడల, స్త్రీల వంధ్యత్వము పోవును. అకాలమరణ, దిసమానోరియా జబ్బులు నయమగును. పొత్తికడుపులో గడ్డకట్టియున్న రక్తము నవలును, బహిష్టు సక్రమ మగును. అతిరక్తస్రావము ఆగును. జననేంద్రియము సక్రమస్థితికి వచ్చును. దయ్యములనుండి భూతములనుండి యీ కవచము రక్షించును. ఖరీదు రు 7-5-0 శీఘ్రఫలితములో స్పెషల్ రు 13-9-0.

## సరస్వతీ కవచం

ఇది బాలబాలికలను చదువువారికి పుణ్యప్రదమగును. పరీక్షలలో విశేషముగా రక్షువారు జ్ఞాపకశక్తి నలిచినందున మిక్కిలి విన్ను లయ్యెదరు. వారందరు దీనిని తప్పక ధరించవలెను. ఖరీదు రు 9-9-0. స్పెషల్ రు 38-9-0.

ALL INDIA ASTROLOGICAL & ASTRONOMICAL SOCIETY (Regd.)
(Estd. 1907 A. D.)

HEAD OFFICE:—105, (A.P.) Grey Street, "Basanta Nivas" (Sri Sri Nabagraha and Kali Temple) Calcutta. Phone B. B. 3685. BRANCH OFFICE:—47, Dharamtola Street, (Wellington Sq. Junction) Calcutta, Phone Cal. 5742
LONDON OFFICE:—Mr. M. A. Curtis 7-A, Westway, Raynes Park.

సంప్రదించుటకాలము: { పొద్దుటపూట: ఉ. 8-30 నుండి 11-30 గంటల వరకు. సాయంత్రం: సా. 5-30 నుండి 7-30 గంటల వరకు.

మాట బాబులు ఇంగ్లీషులో సరిగా పొద్దుటపూటే వ్రాయవలెను.

ఇండియాలో తయారగు కాలాన్నిటిలోకి పురాతనమైనది. శ్రేష్ఠమైనది. మంచి నెమ్మదిగల తయారుచేయువారు. నాలుగు రకాలకు గ్యారంటీ యివ్వబడును. వ్రాతకు, పొడుపాటి కాగితాలు, రబ్బరుస్టాంపులకు అన్నిరంగులలో దొరకును.

సోలే యేజంట్లు: ది న్యూ స్టోర్ అండ్ కంపెనీ, 73, నారాయణమొదలి వీధి, మదరాసు.

# 7 o'clock BLADES

7 ఓ'క్లాక్ బ్లేడులు

మీ రేజరులో ఒక 7 ఓ'క్లాక్ బ్లేడు అమర్చండి. సుఖకౌరం విషయంలో మీరు క్రొత్తసంగతి కనిపెడతారు. ప్రతి బ్లేడు మీఫు నున్నగాను, నిగ్గుగాను రోజుల తరబడి, తక్కువ ఖర్చులో క్షౌరముచేయును.




10 బ్లేడుల ప్యాకెటు ఖరీదు అ 14 లు.

పుట్లు కనికట్టు మాదిరి మాయమగును!

కూటికూర ఆయింటుమెంటు Cuticura Ointment చర్మ వ్రణాలను చెపు క్రిములను రూపుమాపుతుంది

కూటికూర ఆయింటుమెంటు
CUTICURA OINTMENT

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం.P. O.

బియ్యం, పిండిమిల్లు యజమానులారా యెమెరీ వాడుకదారు లందరికి "అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సక్లయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:

THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.

ఇతర వివరములకు:—

M/s GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,

Post Box No .42. : : MADRAS.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

గత 74 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు,

ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు, యెస్ప్లనేడ్, మద్రాసు.

సురక్షమల్లు వజ్రములు,

313 విసంథనేడ్ మదరాసు.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7,Thambu Chetty Street, G. T. Madras.

# మదరాసు కార్పొరేషన్ జన్మదినోత్సవము

## మేయరు ప్రజాసహాయం కోరుట

నగరపాలన గూర్చి

డా॥ ఎ. ఎల్. మొదల్యారు సలహా

మదరాసు, సెప్టెంబరు 30:

మదరాసు కార్పొరేషను 25-వ జన్మదినోత్సవం నిన్న కడుసైభవంగా జరిగెను. రిపను భవనములు, ఎదురుగా నున్న త్యాగరాయశెట్టి శిలా విగ్రహం చుట్టును నున్న తోట జాగా అంతయు రంగురంగుల జండాలతో అలంకరింపబడెను. మేయరు కౌన్సిలరులు అంబారీలతోను అలంకరించబడిన ఏనుగుల వెనుక ఊరేగుచు వి. పి. హాలునుండి వచ్చిరి. ఏనుగపై బంగారుతేకు లక్ష్మీపటము జిగజిగ మెరయు బంగారువన్నె హారాలు, పట్టుముత్యాలదండలు చూడ నింపుగ నుండెను. రిపనుభవనములంతయు తోరణములవలె కట్టబడిన ఎలక్ట్రికుదీపాలతో నలంకరింపబడెను. వేలకొలదు జనంవచ్చి ప్రాకారమంతయు నిండి గాన మాలకించుచుండిరి.

మేయరు ఊరేగింపుతో రాగానే కార్పొరేషను ఉద్యోగులందరు స్వాగతమొసంగి సింహాసనంపై కూర్చుండబెట్టిరి. సభాధ్యక్షులగు డా॥ లక్ష్మణస్వామి మొదల్యారుగారు ఉపాధ్యక్షులగు దేవశిఖామణి పిళ్ళైగారు కమిషనరు యిరువైపుల కూర్చొనిరి. వెనుక సభ్యులందరు ఆసీనులైరి. ప్రార్థనానంతరం అధ్యక్షులు కార్పొరేషను సిబ్బంది పోటీలందు బహుమతులు పంచి యిచ్చినాక మేయరుపన్యసించెను.

మదరాసు కార్పొరేషను తూర్పు ప్రాంతాలన్ని నగరాలకన్న ప్రాచీనమైనది. 1930 లోనే దీనికి పూర్తిగ ప్రజాప్రాతినిధ్య పరిపాలనాధికార మొసంగబడెను. కార్పొరేషను పరిపాలనను అందరు వినుర్శించేవారే గాని, కౌన్సిలుకి గల కష్టాలను గమనించరు. గత ఆరేండ్లలో యుద్ధసమయపు యిబ్బందులన్ని ఎదుర్కొని భాగ్యత నిర్వహించెను. శాసనసభలు లేనపుడు ప్రజాభిప్రాయం అధికారులకు తెలుపుటకు యీ సంస్థయొక్కటే మిగిలియుండెను. ఈ సభాచర్చల ఫలితంగానే బియ్యం, కట్టెల, రేషనింగు, ఉచితంగా పాలసప్లయి మున్నగు సౌకర్యములు నగరవాసులకు చేకూరెను. ప్రజాసౌకర్యాలు చేకూర్చుట ప్రభుత్వంవారి విధి. ప్రాథమిక విద్యకు 17 లక్షలు కార్పొరేషనువారు వెచ్చించుచుండగా ప్రభుత్వంవారు 4½ లక్షలు మాత్రం యిస్తున్నారు. తిరువాంకూరులోవలె ప్రాథమికవిద్య భాగ్యత పూర్తిగ ప్రభుత్వంవారు వహించుటుచితము.

అని చెప్పి మేయరు కమిషనరు ప్రారంభించిన పేదలనిధికి సహాయం చేసిన వారందరికి కృతజ్ఞతలెల్పి, కార్పొరేషను తలపెట్టిన యితర కార్యాలన్ని పేర్కొని, ప్రజలీనగరాన్ని అందమైన నగరంగాచేయ తోడ్పడవలెనని కోరిరి.

సర్ ఎం. ముత్తయ్య శెట్టిగారు ఎన్నికలు జరుగక కౌన్సిలరులు చిరకాలం పదవులుంటున్న యిట్టిరోజులలో ప్రజలచెలిమి తిరిగి సంపాదించుటకు యిట్టి జన్మదినోత్సవాలవసరమేనని దెల్పుచు, కార్పొరేషనుకి ఎక్కువ ద్రవ్యం ప్రభుత్వంవారు యిచ్చేటట్లు ప్రజలాందోళన చేయాలని సూచించిరి. వీరు అరవంలో ఉపన్యసించిరి.

సర్ గోపతి నారాయణస్వామి శెట్టిగారు, ప్రజాసౌకర్యాలు ఎక్కువ చేయాలని సూచించిరి. అబ్దుల్ హమీదు ఖానుగారు ఉర్దూలో ఉపన్యసించిరి.

కె. వెంకటస్వామి నాయుడుగారు తెలుగులో ప్రసంగించుచు, పట్నం మీద మన అందరికి ఆశ ఎక్కువగా నుండుట సహజమనియు, యీ మేయరు మిగులు శ్రమచేసిరనియు, వచ్చే ఎన్నికలలో పెద్దపదవికి రాబోతున్నారనియు సూచించిరి. హిందూదేశంలో రెండవ పట్నంగా నున్న, యీ పట్నానికి సత్యమూర్తిగారు పూండి రిజర్వాయరు కట్టించిరనియు, యీ మేయరుని "అడుక్కునేదేమంటే" మనకి ఎక్కువ నీళ్లు యివ్వాలనియు చేప్పిరి.

వి. చక్రయ్యశెట్టిగారు, జి. సెల్వపతి శెట్టిగారు, గద్దె రంగయ్యనాయుడుగారు, వై. చంగల్వరాయనుగార్లు కూడ ఉపన్యసించిరి.

### అధ్యక్షులు

డా॥ ఎ. లక్ష్మణస్వామి మదల్యారుగారుపన్యసించుచు, ఈ కార్పొరేషను వ్యవహారములగూర్చి బయటివారు విమర్శింపనవసరంలేదనిరి. చట్టంప్రకారం తమకధికారమున్న మేరకు కార్పొరేషనువారు విద్యావ్యాప్తి చేసియుంటే, యిపుడెన్నికలలో ఓటరుల సంఖ్య పెంచుమని విదేశ ప్రభుత్వాధికారులను కోర నగత్యముండేది కాదనిరి. మేయరు, కౌన్సిలరులు యింకను ప్రజాసౌకర్యములు ఎక్కువచేయదలచి, ప్రభుత్వంవారి నడిగింపుకు వారి కోర్కెలను న్యాయమయినవి ప్రజోపయుక్తమయినచో ప్రజలంతా తప్పక బలపరుతురు. కౌన్సిలు తప్పక విజయమొందవలెనని.

ఈ నగరం ప్రాచీనమయినది. దీనికు పరిపాలనాధికారములను నిరక్షరకాలమునుండి అనుభవించుచున్న మదరాసీలు, నిన్నటివచ్చినవారంలేదు. ప్రాచీన ప్రాముఖ్యతగల యీ నగరానికి యితరనగరాలు తలయొగ్గవలసిందేనని అధ్యక్షులు తెలిపిరి.

ఇటుక నొకప్పుడు కార్పొరేషను కౌన్సిలు సభలు పత్రికాప్రతినిధులను రానీయక రహస్యంగా జరిగేవి. పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు చర్చించునపుడు ఎన్నో అంటూం అవన్ని ప్రకటించుట భాగ్యంకాదేమో, కనుక నిర్ణయాలు జరిగినాకే పత్రికలకు తెలుపుట మంచిదేమో మేయరు ఆలోచించుట మంచిదని సూచించిరి.

కమిషనరు పినాయిగారు వందనము లర్పించుటతో సభముగిసెను. మైలాపూరు నాటకళా సేవాసంఘంవారు నృత్యం, వి. పి. హాలు వెనుక సినిమాప్రదర్శనం జరిగినవి.

# తుంగభద్ర ప్రాజెక్టు

మదరాసు ఇరిగేషను చీఫ్ ఇంజనీరు దివి॥ ఎన్. గోవిందరాజయ్యంగారు, అక్టోబరు మధ్యలో విమానంపై అమెరికాకు బోయి తుంగభద్ర ప్రాజెక్టునకు యంత్రసామగ్రి కొనెదరు. వారు తిరిగి 1946-వ సం॥ ఫిబ్రవరిలో ఇండియాకు మరలి వస్తారు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి విద్యుచ్ఛక్తి మైసూరులోని భద్రావతి నుండి యిచ్చుటకు ఆ ప్రభుత్వమువారంగీకరించిరని తెలియుచున్నది.

### మద్రాసు జిల్లా కాంగ్రెసు సంఘం

ప్రస్తుతానికి మద్రాసు జిల్లా కాంగ్రెసు సంఘం హైకోర్టుకు ఎదురుగా "ఇంద్రభవనం" పై అంతస్థులో ఉంది. ఓటర్లుగా చేరనివారు మధ్యాహ్నం 2-6 గం॥ ల మధ్య వచ్చి దరఖాస్తులు పట్టుకు వెళ్లవచ్చునని కార్యదర్శి దళవాయిగారు వ్రాస్తున్నారు.

# జెరికను ఫాక్టరీ ప్రమాదం

## 5 గురి చావు

మదరాసు, సెప్టెంబరు 30: 28 తేదీన తొండియార్‌పేటలో గాసుకం టెయినరు ఫాక్టరీ ప్రేలుడు ప్రమాదంలో వెంటనే చనిపోయిన 3 గురు గాక, మరియిద్దరు ఆస్పత్రిలో చనిపోయిరి. వారు—జేమ్సు (44) రాజు (30) మునుస్వామి (21) వరదప్పశెట్టి (35) జయరాము. ఇంకను 20 మంది ఆస్పత్రిలోచికిత్స నొందుచున్నారు. అందొకడు ప్రమాదావస్థయందున్నాడు.

### హిందీ ప్రచార వారం

1వ తేదీన త్యాగరాయనగరు రంగస్వామి హాలులో హిందీ ప్రచారవార ప్రారంభోత్సవం మేయరు రాధాకృష్ణపిళ్లైగారు జరిపెదరు. వి. వి. గిరి ఎం. ఎల్. ఎ. గారు అధ్యక్షతవహింతురు.

### కిరసనాయిలు

డిల్లీ, సెప్టెంబరు 29: అక్టోబరు 1నుండి ఇండియాలో సీలిలు ప్రజల ఉపయోగానికి ఎక్కువ కిరసనాయిలు యిచ్చుటకు తగు ఏర్పాటులు చేయబడెనని ప్రభుత్వంవారు ప్రకటించిరి. (యు. ప్రె.)

మదరాసు, పహాసింగు కంపెనీవారు మధ్య తరగతి ప్రజల నివాసమునకై, యుద్ధము పూర్వపు ఖర్చులలో సగం ఖర్చుతో 100 యిండ్లు త్వరలో కట్టి యిచ్చుటకు ప్రభుత్వంవారిని అనుమతి కోరియుండిరి. టవును ప్లానింగు అనుమతి పొందినచో యీ స్కీమునకు కావలసిన సహాయమంతా చేయుటకు ప్రభుత్వమువారంగీకరించిరి.

వాకలిపేటలో మిలిటరీలారీ ఒకపెద్దది 24 చక్రాలుగల వేరొక ట్రాలీతో గూడ ఒక మనిషిని కుమ్మేశింది. వెంటనే వాడు చనిపోయెను. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

పోలీసు జమాను లిరువురు ఏలుడులై, పార్థసారథి అను వారలు దమాయించి అన్యాయంగా యింకొకని వద్ద డబ్బు తీసుకున్నందుకు మదరాసు ప్రధాన మేజస్ట్రేటు 4 నెలలు శిక్షవిధించెను.

### జస్టిసు పార్టీ

మదరాసు జస్టిసు పార్టీ కార్యవర్గ సమావేశము 29 తేదీన సర్ పి. టి. రాజనుగారి అధ్యక్షతను జరిగెను. బి. రామచంద్ర రెడ్డి, సామియప్ప మదల్యారుగూడ హాజరయియుండిరి. డా॥ కృష్ణస్వామి, ఎస్. రామనాథనుగార్లు ప్రత్యేకంగా ఆహ్వానింపబడిరి.

ఎన్నికలలో పోటీచేయాలని నిశ్చయించి, అభ్యర్థులను ఎంచుటకు పార్లమెంటరీ బోర్డు ఏర్పాటుచేయబడెను.

### ఆంధ్రలో ప్రచారం

ఆంధ్రప్రాంత కార్యవర్గం వి. రామచంద్రరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమయి ఎన్నికలప్రచారం చేయాలని, డబ్బు వసూలుచేయాలని నిశ్చయించెను.


మీ గుండెలోగం పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ సమానము లేదు. మీ పదక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనిచో మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నైమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పనిచేయును. ప్యాకెటి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రా జా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

3

# మహేంద్ర అన్డ్ మహమ్మద్

"ఈ మహింద్ర అండ్ మహమ్మద్‌వారు చేయదలంచిన దేమిటి? వారు యెవరికి ప్రతినిధులు? వారి యీ వ్యాపారధర్మపన్నములతో నాకేమి సంబంధము" అని మిమ్మలను మీరు ప్రశ్నించుకొని యుండవచ్చును.

మహింద్ర అండ్ మహమ్మద్‌వారు బేసిక్ యిండస్ట్రీలతో సంబంధము కలిగివున్నారు. భారతదేశపు పారిశ్రామిక, వ్యవసాయ పునర్వ్యవస్థకు అవసరమైన పనిముట్లను సప్లయిచేయుదురు.

అట్టి పునర్వ్యవస్థ మీకు సన్నిహితసంబంధము కలిగియున్నది. ఎందువల్లననగా, అది మీరు నివసించుటకు మేలైనభూమిని, అనుభవించుటకు ఆరోగ్యప్రదమై సౌఖ్యదాయకమైన జీవితమును ప్రసాదింపనున్నది.

ఇక వ్యాపారధర్మపన్నముల విషయములో మహింద్ర అండ్ మహమ్మద్‌వారు, ఒక వర్తకసంస్థ యైనప్పటికినీ, జాతీయభావము, నూతన దృక్పథము కలిగియున్నారనువిషయము వక్కాణించుటకు వుద్దేశింపబడినది.

వీరు యెవరికి ప్రతినిధులు? పేరు వ్యక్తపరిచినట్లుగా, ఈ కంపెనీ హిందు మహమ్మదీయుల సమష్టికృషి. చేర్మన్ శ్రీ కే. సి. మహింద్ర. వీరు అమెరికాలో యిండియాగవర్నమెంటు సప్లయిమిషన్ ప్రధానోద్యోగిగా విదేశములందు మూడేళ్లు పర్యటించి యిటీవలనే హిందూదేశమునకు తిరిగివచ్చియున్నారు.

కంట్రోలు దరవైన

EVEREADY
TRADE-MARK

ఎవరెడి సెల్లు మరియు బ్యాటరీలు

| | | | |
|---|---|---|---|
| చిల్లర దరవారికి డ్రోపు దరలు:— | నెంబర్లు 950, 935, మరియు 712 ఒక గ్రోసునకు | రూ. 31-8-0 | నెం. 703 100ముక్కలకు రూ. 70-0-0. |
| కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, డిల్లీ మరియు కరాచీలయందు కొనువారికి చిల్లర దరలు. | ఒక్కొక్కటి | రూ. 0-4-6 | రూ. 0-14-6. |
| వేరు చోట్లయందు చిల్లర దరలు | .. | రూ. 0-5-0 | రూ. 0-15-0. |

కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, డిల్లీ మరియు కరాచీలు తప్ప ఇతర పిటిలో హోల్ సేల్ డీలరుపైన తెలిసిన లోకు దరకు రైల్వేఛార్జి, ఇన్సూరెన్సు, లేటా, ఆక్ట్రాయ్ చార్జులు చేర్చవచ్చును.

హెడ్డుగా వెల్లంబవద్దు

NATIONAL CARBON COMPANY (INDIA) LIMITED.

CALCUTTA · BOMBAY · MADRAS · COCHIN · DELHI AND KARACHI.

NAS G1/5